



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 303 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 9 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 303 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 9 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్... ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!

- బెంగళూరులో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- విశాఖకు భారీగా తరలిరానున్న పెట్టుబడులు
- రూ.1500 కోట్లతో సత్వా గ్రూపు మిక్స్ డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్
- 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ జీసీసీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- లోకేశ్ ఒక్కరోజు పర్యటనతో 35 వేల ఉద్యోగాల కల్పన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన పర్యటన భారీ విజయాన్ని సాధించింది. ఆయన పర్యటన ఫలితంగా విశాఖపట్నానికి రెండు భారీ ప్రాజెక్టులు రానున్నాయి. ఈ ఒప్పందాల ద్వారా నగరంలో ఏకంగా 35 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు బెంగళూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశం ముగిసిన కొద్ది గంటల్లోనే ఆ సంస్థ విశాఖలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. విశాఖలో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1500 కోట్ల వ్యయంతో 'సత్వా వాంటేజ్' పేరుతో ఒక అధునాతన మిక్స్ డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సత్వా గ్రూపు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 25 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రేడ్-ఏ ఆఫీసులు, ప్రీమియం నివాస గృహాలు ఈ క్యాంపస్‌లో భాగంగా

వివరాలు 2లో..



# నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా

- నిండిన శ్రీశైలం రిజర్వాయర్
- శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- కృష్ణా జలాలకు హారతి ఇచ్చి గేట్లు ఎత్తిన వైనం
- నీటి వినియోగదారులతో సమావేశం



పెన్ పవర్ డెస్క్:"పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద... జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళుతున్నాం.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి

వివరాలు 2లో..

## ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డిపై హత్యాయత్నం కేసు పెట్టాలన్న అనిల్
- తనను కూడా జైలుకు పంపాలని చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..



## కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ తప్పించుకోలేరు




- కొడాలి నాని, జోగి రమేశ్, వంశీల అవినీతిని బయటపెడతామని కొల్లు రవీంద్ర హెచ్చరిక
- ఏపీ లిక్కర్ స్కామ్‌పై తీవ్ర ఆరోపణలు
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్
- ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ
- మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళులు



పెన్ పవర్ డెస్క్:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల

వివరాలు 2లో..

## సుపరిపాలనలో తొలి అడుగు... ఇది ఆరంభం మాత్రమేనన్న పరిటాల శ్రీరామ్

- ధర్మవరంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలనను వివరించిన పరిటాల శ్రీరామ్
- పథకాలపై ప్రజల సంతృప్తి... రేషన్ కార్డుల సమస్యపై కొందరి ఫిర్యాదు
- సమస్యలు పరిష్కరిస్తామని గ్రామస్థులకు శ్రీరామ్ హామీ
- గత పాలనపై విమర్శలు... అమరావతి, పోలవరం పనులపై హర్షం

పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో ప్రజలు చూసిన అభివృద్ధి కేవలం ఆరంభం మాత్రమే నని, రాబోయే నాలుగేళ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలంలోని

వివరాలు 2లో..



## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- భద్రాచలం ఈవో రమాదేవిపై దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం
- దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని స్ట్రాంగ్ వార్నింగ్
- ఏపీలోని పురుషోత్తపట్నంలో భూ ఆక్రమణలను అడ్డుకున్న ఈవో
- గ్రామస్థుల దాడిలో స్పృహ కోల్పోయిన ఈవో రమాదేవి
- విషయంలో జోక్యం చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి విజ్ఞప్తి
- భద్రాచలం ఆసుపత్రిలో ఈవోకు కొనసాగుతున్న చికిత్స



పెన్ పవర్ డెస్క్:భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈవోలపై దాడులు

వివరాలు 2లో..

## తండ్రిని మించిన తనయుడు జగన్.. మళ్లీ అధికారంలోకి వస్తాం

- కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపులకు పాల్పడుతోందన్న వైవీ
- కూటమి అరాచకాలపై పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- తండ్రిని మించిన సంక్షేమాన్ని జగన్ అందించారని కితాబు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకే అధికారాన్ని వినియోగిస్తోందని, వారి పాలనలో అరాచకం కొనసాగుతోందని వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. దివంగత నేత వైఎస్సార్‌ను స్మరించుకుంటూ, ఆయన రెండు

వివరాలు 2లో..

# ఏపీకి మూడు కొత్త బోర్డులు..



## కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు కీలక వినతులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మూడు ప్రధాన వ్యవసాయ బోర్డులను ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో

వివరాలు 2లో..

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ
- గుంటూరు, శ్రీకాకుళం, చిత్తూరులకు వ్యవసాయ బోర్డుల ప్రతిపాదన
- విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి విజ్ఞప్తి

## ఎడిటర్ వ్యూ

# హీటెక్కిన తెలంగాణ రాజకీయాలు.. స్థానిక ఎన్నికల కోసమేగా?

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

**ఢిల్లీకి మూటలంటూ...**

అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు.

**చెల్లి ఎపిసోడ్ తో ఫ్రస్టేషన్ లో...**

అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

# నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా

- మొదటి పేజీ తరువాయి

నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు**

2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు... అని సీఎం చంద్రబాబు వివరించారు.

# ఏపీకి మూడు కొత్త బోర్డులు..

- మొదటి పేజీ తరువాయి

మిర్చి బోర్డు, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డు, చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో పాటు, విభజన చట్టంలోని హామీ మేరకు శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యంగా, తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలను అచ్చెన్నాయుడు కేంద్రమంత్రికి వివరించారు. మార్కెట్‌లో ధర కిలోకు రూ. 8కి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ. 12 నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తోందని, ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు.అలాగే, వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ పథకం కింద రాయితీని పెంచాలని, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అచ్చెన్నాయుడు చేసిన వినతులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్... ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!

- మొదటి పేజీ తరువాయి

ఉంటాయి.ఇదే పర్యటనలో భాగంగా, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో పేరొందిన ఏఎన్ఎస్ఆర్ సంస్థతో కూడా ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో 10 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేసింది.

# ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

నెల్లూరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని హత్య చేసేందుకే ఆయన ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. సుమారు 200 మంది మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారని, ఈ ఘటన వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నారని ఆయన ఆరోపించారు.

ఈ ఘటనపై ప్రసన్నకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కలిసి జిల్లా ఏఎస్పీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రసన్నను హతమార్చేందుకే 200 మందికి పైగా దుండగులు పెద్ద పెద్ద మారణాయుధాలతో ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన తల్లి షాక్‌కు గురయ్యారు. ఆమెకు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారు?" అని అనిల్ ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డితో పాటు వారి అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు."నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు. నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. క్వార్ట్జ్ విషయంలో నన్ను జైలుకు పంపిస్తే, నా తర్వాత మొదట జైలుకు వెళ్లేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే" అంటూ అనిల్ కుమార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కూడా మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్ రెడ్డిని అంతం చేయాలనే పథకంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. దేవుడి దయవల్లే ఆయన ప్రాణాలతో బయటపడ్డారని, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెరలేపారని ఆయన విమర్శించారు.

# భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

చేయడం సరికాదని, ఇలాంటివి పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచలం దేవాలయ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి గ్రామస్థులు కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం కావడంతో, మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఉన్న ఈ భూముల వివాదాన్ని పరిష్కరించి, ఆలయ ఆస్తులను కాపాడాలని కోరారు.

# సుపరిపాలనలో తొలి అడుగు... ఇది ఆరంభం మాత్రమేనన్న పరిటాల శ్రీరామ్

- మొదటి పేజీ తరువాయి

చిగిచెర్ల గ్రామంలో మంగళవారం నాడు 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నాగేంద్రతో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ, ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి పరిటాల శ్రీరామ్‌కు సానుకూల స్పందన లభించింది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చాలా వరకు తమకు అందుతున్నాయని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా, తమ పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే, కొంతమంది తమకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని శ్రీరామ్ వారికి భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఏడాది పాలనపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మేము కేవలం చేసినవి చెప్పుకోవడానికే

రాలేదు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టాం" అని తెలిపారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనతో రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి బాట పట్టించారని ప్రశంసించారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# తండ్రిని మించిన తనయుడు జగన్..

## మళ్లీ అధికారంలోకి వస్తాం

- మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సుబ్బారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ఆయన పాలన సాగించారని గుర్తు చేసుకున్నారు.

వైఎస్సార్ ఆశయాలను ఆయన తనయుడు జగన్ పది అడుగులు ముందుకు తీసుకెళ్లారని సుబ్బారెడ్డి ప్రశంసించారు. తండ్రిని మించిన సంక్షేమాన్ని అందించి, విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని తెలిపారు. వైఎస్సార్, జగన్ ఇద్దరూ 'రైతే రాజు'గా ఉండాలనే లక్ష్యంతో పాలన అందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను సమష్టిగా తిప్పికొట్టి, మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ తప్పించుకోలేరు

గత ప్రభుత్వంలో కృష్ణా జిల్లాను సర్వనాశనం చేసి, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ మంత్రులు కొడాలి నాని, జోగి రమేశ్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి అవినీతి బాగోతాలను త్వరలోనే ఆధారాలతో సహా బయటపెట్టి, దోచుకున్న సొమ్మంతా కక్కిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ అని, దాని పుట్టను కదిపితే అందరి బండారం బయటపడుతుందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

మంగళవారం కృష్ణా జిల్లా నాగాయలంక మండలం సోర్లగొంది గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, ప్రజల సంపదను దోచుకున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాను కొడాలి నాని, జోగి రమేశ్, వల్లభనేని వంశీ ముఠా ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో సర్వనాశనం చేశారు. వారి అవినీతి చిట్టాను ఆధారాలతో సహా సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే ప్రజల ముందుంచి,

వారి నుంచి ప్రతి పైసా కక్కిస్తాం" అని హెచ్చరించారు."వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం. ఇప్పుడు చీమల పుట్ట కదిలింది, అందరి పేర్లు ఒక్కొక్కటిగా బయటకొస్తాయి" అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక కొందరు ప్రజల్లో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని, వారి ఆటలు సాగవని అన్నారు. గాడి తప్పిన పాలనను తాము నెల రోజుల్లోనే సరిదిద్దామని, ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు అందించి సుపరిపాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత



టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- మొదటి పేజీ తరువాయి

ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ
- పేద రైతులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా
- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగా ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఎకరాలలో పండ్ల మొక్కలను నాటడం జరుగుచున్నదని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాలలో జరుగుచున్న హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపట్నం మండల కేంద్రంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావుతో కలసి కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగా ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఎకరాలలో పండ్ల మొక్కలను నాటడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 8 నియోజక వర్గాల్లో 750 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. కొత్తపట్నంలో హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈ పథకం కింద మామిడి, బత్తాయి, తైవాన్ జామ, నేరేడు, ఆపిల్ బేర్, చింత, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, మునగ, గులాబీ, మల్లె, జామ, దానిమ్మ, కొబ్బరి, సీతాఫలం, సపోటా, నిమ్మ తదితర పంటల సాగుకు ఆర్థిక సాయం అందించనున్నారన్నారు. నేడు డ్రాగన్ ఫ్రూట్ కు మంచి డిమాండ్ ఉన్నదన్నారు. రైతులు కోరుకున్న పండ్ల మొక్కలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యానవన పంటల సాగుకు ఉపాధి నిధులను మంజూరు చేయడం జరుగుతుందని, మొక్కల సంరక్షణ చాలా ముఖ్యమని, దీనికి గాను నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ, పేద రైతుల ఆదాయం వృద్ధి చెందాలన్న లక్ష్యం తో రాష్ట్ర వ్యాప్తంగా నేడు హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద 25 వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం అన్నీ నియోజక వర్గాల్లో పెద్ద ఎత్తున జరుగుచున్నదన్నారు. పేద రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతు సాగు చేస్తున్న పండ్ల మొక్కలను బట్టి విడతల వారీగా ఉపాధి హామీ పథకం కింద ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి పేద రైతు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డి పి ఓ వెంకట నాయుడు, కొత్త పట్నం మండల తహసీల్దార్ శాంతి, ఎంపిడిఓ శ్రీకృష్ణ, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం



# మాకు నీళ్లు ఇప్పించండి

# మహాప్రభో!

## పొదిలిలో త్రాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**పొదిలి, పెన్ పవర్, జులై 8**

మాకు నీళ్లు ఇప్పించండి అంటూ మహిళలు రోడ్డు ఎక్కిన సంఘటన పొదిలిలో మంగళవారం నాడు జరిగింది పట్టణ శివారులోని దర్శి రోడ్డులో గల రామ్ నగర్ కు చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డు పై వచ్చి ఆందోళన జరిపారు రక్షిత మంచినీటి సరఫరా లోపబోయిష్టంగా జరుగుతుందని, త్రాగునీటి కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వారు విమర్శించారు సంబంధిత అధికారులు కూడా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం మంచి పద్ధతి కాదని వారు చెప్పారు త్రాగునీటి పరిస్థితి ఇప్పుడే ఈ విధంగా ఉంటే, వేసవికాలంలో మరి ఎలా ఉంటుందని వారు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొద్దు నిద్ర వీడి, త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

# ఘనంగా వైయస్ ఆర్ 76వ జయంతి

- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ శ్రేణులు
- పాల్గొన్న జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ











**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలో ఉన్న దివంగత వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని చర్చి సెంటర్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,ఒంగోలు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, వైసిపి ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు ఏర్పాటుచేసిన కేకును ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కట్ చేశారు. అనంతరం జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఐ క్యాంప్ ను ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరుతో చుండూరు రవి బాబు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చుండూరు రవిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గుర్తుచేస్తూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరుతో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు వైసిపి నాయకుల పై దాడులు చేయడం వారి ఆస్తులను నాశనం చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా కక్షపూరిత రాజకీయాలు చేస్తూ వైసిపి నాయకులను జైళ్లలో పెడుతున్నారని మండిపడ్డారు. తెదేపా ప్రభుత్వం పాకిస్తాన్ మిలటరీ లాగా ఉందని ఇలాంటి రాజ్యాన్ని ఇలాంటి దౌర్జన్యాన్ని ఎక్కడైనా చూసామా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా దుర్మార్గపు ఆలోచనలతో టిడిపి నాయకులు ఉన్నారని తెలిపారు. రాబోయే ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి గ్రామస్థాయి కార్యకర్తలకు నాయకులకు గొప్ప ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కొమ్మూరి కనకారావు, నగర అధ్యక్షులు కఠారి శంకర్, కొత్తపట్నం ఎంపీపీ అంజిరెడ్డి, జడ్పిటిసి చుండూరు కోమలేశ్వరి, సైకం లక్ష్మీ శారద, బోట్ల సుబ్బారావు, కార్పొరేటర్లు ఇమ్రాన్ ఖాన్, ప్రవీణ్, వెన్నుపూస లక్ష్మి కుమారి, షేక్ రషీద్, శ్యాంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వ్యాఖ్యలు దారుణం

ప్రసన్న కుమార్ రెడ్డికి కోవూరు మహిళలే బుద్ధి చెబుతారు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 8:**

కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన దిగజారుడు వ్యాఖ్యలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.మహిళలపై ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలు తగవు. ఇటువంటి వ్యవహారాలతో రాజకీయాల్లోకి చెడు సంస్కృతి వస్తుందని తెలిపారు. సమాజానికి సేవ చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిన మహిళా నాయకురాలిపై అసభ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమని వ్యాఖ్యానించారు. విపిఆర్ ట్రస్ట్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. ప్రజలంతా వేమిరెడ్డి దంపతుల వెంటే ఉన్నారు. వారు మళ్లీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నే గెలిపిస్తారన్న భయంతోనే ప్రసన్న కుమార్ రెడ్డి ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడు అని మండిపడ్డారు. ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు. ఇది మహిళల గౌరవంపై జరిగిన దాడి. సమాజంలోని మహిళలు మొత్తం ప్రశాంత్ రెడ్డికి పక్షాన నిలుస్తుందని తెలిపారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. లేనిపక్షంలో కోవూరు మహిళలే తగిన బుద్ధి చెబుతారని ఇంటూరి నాగేశ్వరరావు ఘాటుగా హెచ్చరించారు.

## పొదిలిలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, జులై 8**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి స్థానిక వైసీపీ నాయకులు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని పెద్ద బస్టాండు, చిన్న బస్టాండు సెంటర్ల లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అటువంటి మహనీయుని అడుగుజాడల్లో అందరూ నడవాల్సిన అవసరం ఉందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి.రమణారెడ్డి, జి శ్రీనివాసులు, జి చెన్నారెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైయస్సార్ అందరికీ ఆదర్శప్రాయుడు

### రాష్ట్ర వైకాపా మహిళా నేత వరలక్ష్మమ్మ





**పొదిలి, పెన్ పవర్, జులై 8**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరికీ ఆదర్శప్రాయులని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి విభాగపు కార్యదర్శి ఉడుముల వరలక్ష్మమ్మ అన్నారు మంగళవారం నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆమె స్థానిక మార్కాపురం అడ్డ రోడ్డు ప్రాంతంలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వరలక్ష్మ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు పేద బలహీన బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గా ఆమె అభివర్ణించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సైదా



**పొదిలి, పెన్ పవర్, జులై 8**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పాల్గొన్నారు మంగళవారం నాడు కడప జిల్లాలోని పులివెందులలో గల ఇడుపులపాయ ఘాట్లో వైయస్ఆర్ సమాధిని సైదా సందర్శిం చి , ఘనంగా నివాళులు అర్పించారు సైదా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ, కూతురు షర్మిలారెడ్డిలతో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సైదా తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# పేదోడి తలరాతను మార్చిన మహనీయుడు రాజన్న

## ఘనంగా రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలు

## పోకూరు గ్రామంలో అన్నదానం చేసిన వైసీపీ నాయకులు







**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 8**

పేదోడి తలరాతను మార్చిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని పోకూరు గ్రామ వైసీపీ పార్టీ నాయకులు అప్పనబోయిన రామయ్యా, అమ్మ పాలెం సర్పంచ్ చెన్నిబోయిన ఓబులకొండయ్య, చుండి సర్పంచ్ ఇరపని సతీష్, యాళ్ళ సుబ్బరాజ్యం , తదితరులు పేర్కొన్నారు. వైఎస్సార్ 76వ జయంతి వేడుకలను అమ్మ పాలెం, పోకూరు, చుండి, పోలినేని చెరువు , వలేటివారిపాలెం, బడేవారిపాలెం, కూని పాలెం, శాఖవరం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల్లో ని సర్పంచ్ లు, వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు . అనంతరం కేట్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. పోకూరు గ్రామంలో వైసీపీ పార్టీ నాయకులు 800 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, ఫీజు రియంబర్స్మెంట్ అంటే టక్కున గుర్తు వచ్చే పేరు వైయస్సార్ అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ,ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీ తో సహా ఎన్నో పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. తన పాదయాత్రలో 2004లో ఐఎన్ సి ని అధికారంలోకి తెచ్చి, పథకాల అమలతో 2009లో రెండవసారి కూడా సీఎం అయ్యారని తెలిపారు. 31 ఏళ్ల రాజకీయ చరిత్రలో 6సార్లు ఎమ్మెల్యేగా 4సార్లు ఎంపీగా గెలిచారని తెలిపారు . ఈ కార్యక్రమంలో అమ్మ పాలెం మాజీ సర్పంచ్ వరికూటి సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది, ఉప్పలపాడు సర్పంచ్ విజం వెంకటేశ్వర్లు, వైసీపీ పార్టీ నాయకులు కట్టా హనుమంతరావు, అప్పనబోయిన మాధవ, పర్రె జగదీష్, అత్తోట చెన్నయ్య, చెన్ని బోయిన శ్రీను, ఇరపని అంజయ్య, చప్పిడి రాధాకృష్ణ, యాళ్ళ శివ కుమార్ రెడ్డి, నాగిరెడ్డి వేణు గోపాల్, గోసు మాధవ , కొల్లి నరసింహ, బాపతు మాలకొండా రెడ్డి , పుల్లారెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అధిక రసాయన ఎరువుల వాడకం అనర్థం

## మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

గిద్దలూరు మండలం అంబవరం , వెల్లుపల్లి గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయం లో అధిక దిగుబడుల కొరకు రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడుతున్నారని.రసాయనిక ఎరువులను పంటలలో అధికంగా వాడటం వల్ల భూమి యొక్క భౌతిక, రసాయన లక్షణాలు దెబ్బతింటాయని, ఇది నేల ఆరోగ్యం , పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. దీని వలన నేల ఆరోగ్యం దెబ్బతినడం,సూక్ష్మజీవుల నాశనం,భూమి చౌడుబారడం,పెట్టుబడుల పెరుగుదల,పర్యావరణ సమస్యలు మొదలైన అనేక నష్టాలు ఉన్నాయని తెలుపుతూ నివారణ మార్గాలైన సేంద్రియ ఎరువులు వాడటం, పచ్చిరొట్టెలు వేసి దున్నడం, పశువుల ఎరువు వాడటం వంటివి చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంచాలి అని రైతులకు సూచించారు. అనంతరం గ్రామం లోని ఆముదం పంటలు క్షేత్ర పరిశీలన చేశారు. ఆముదం పంటలో వచ్చు చీడపీడలు, వాటి నివారణ చర్యలు తెలిపారు.పొగాకు లద్దె పురుగు నివారణకు ఫ్లూ బెండమైడ్ 39.35 శాతం ఎకరాకు 80 మి. లి లేదా నోవల్యూరాన్10శాతం ఈ సి 200 మి. లి లేదా క్లోరాన్ ట్రనిలిప్రోల్ 18.5%ఎస్ ఎల్ 60 మి. లి,పచ్చ; దోమ నివారణకు థయోమిథాక్జామ్ ఎకరాకి 100 మి. లి లేదా ఇమిడాక్లోప్రిడ్ 35 గ్రా.పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు శేఖర్ రైతులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం వచ్చిందా.. తల్లి

### - యోగక్షేమాలు అడుగుతూ కుటుంబ సభ్యుడిగా 7,8 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు











**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

సుపరిపాలనలో తొలి అడుగు మంగళవారం 7వ రోజు జరిగిన కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 7, 8 డివిజన్లలో ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలను తల్లికి వందనం వచ్చిందా అని తెలుసుకున్నారు. ఒకటవ తేదీన పెన్షన్లు ఇస్తున్నారా లేదా అని వృద్ధులకు అడిగారు. కొద్దిమంది పెన్షన్లు రావడం లేదని, మరి కొంతమంది బాడుగ ఇళ్ళలో ఉంటున్నాము అని స్థలం ఇప్పిస్తే ఇల్లు కట్టుకుంటామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గతంలో రేషన్ కార్డులు ఉన్నాయని జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు తీసివేశారని మరి కొంతమంది ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేశారు. సచివాలయ సిబ్బందిని పిలిచి విచారించగా కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్నందున, కొంతమందికి రెండు.. మూడు మీటర్లు ఉన్నాయని వారు తెలియజేశారు. గత ప్రభుత్వంలో రెండు మీటర్లు ఉన్నాయని, రీడింగ్ ఎక్కువ వస్తున్నాయని అసంబద్ధంగా రేషన్ కార్డులు తొలగించి, పెన్షన్లు రద్దు చేశారని ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు ఇవ్వటమే కాక గృహ నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముందుగా కొత్తపట్నం బస్టాండ్ రోడ్లు ఉన్న శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమ్మం పాలెం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు,టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, 7వ డివిజన్ కార్పొరేటర్ దాచర్ల వెంకటరమణయ్య,8వ డివిజన్ కార్పొరేటర్ సంద్రపార్టీ వర్డ్ వర్స్, ఏడు,ఎనిమిది డివిజన్ల టిడిపి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి





**పీసీపల్లి పెన్ పవర్ జూలై 8**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్సై జి. కోటయ్య అన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పెద్ద ఇర్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై ఈ మధ్యకాలంలో జరుగుతున్న నేరాలు పట్ల, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే అఘాత్యాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కూడా తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కోరారు. అనంతరం స్కూల్ పరిసర ప్రాంతాల్లో (100 మీటర్స్ లోపు)ఉండే బడ్డీ కోట్లు, టీ షాప్ ల వారికి పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, బహిరంగంగా ప్రదేశాల్లో పొగ తాగారాదని దుకాణ దారులను హెచ్చరించారు. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం

### మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, జూలై 8**

ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి అన్నారు మంగళవారం నాడు పొదిలిలోని కరాటే మాస్టర్ కటారి చిన్న రాజు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు షేక్ సుమయ ఫాతిమా, చిట్టెం లక్కీ షాలోమ్ లు కరాటే విద్యలో బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మార్షల్ ఆర్ట్స్ అందరికీ అవసరమన్నారు ముఖ్యంగా బాలికలు యువతులకు ఇటువంటి విద్యలు ఎంతైనా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు కొనకనమిట్ల మండల తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆటల పోటీల్లో రాణించడం మంచి పద్ధతి అని చెప్పారు ఇందువల్ల గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలవడుతుందన్నారు పొదిలిలో గత 30 ఏళ్లుగా విద్యార్థులను కరాటేలో రాణించేలా కృషి చేస్తున్న మాస్టర్ కటారి చిన్న రాజును తహసిల్దార్ సురేష్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**- గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన జిల్లా పోలీసులు**













**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును కాపాడే దిశగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి పాఠశాలలు, కళాశాలలు (ఇంజినీరింగ్ కాలేజీలు) పరిసరాలలో గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం, నిల్వ, రవాణాపై సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా అనుమానిత కిరాణా షాపులు, బడ్డీ కొట్లు, కిళ్లీ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలతో పాటు విద్యార్థులకు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర వ్యాపార కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారి పై చట్టం ప్రకారం, అలాగే గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేసిన వారిపై ఎన్డీపిఎస్ చట్టం కింద కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు తెలిపారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, విద్యార్థులలో అవగాహన పెంపొందించడంపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి ఉచ్చు నుండి యువతను రక్షించడం మనందరి సామాజిక బాధ్యత అని పాఠశాలలు, కళాశాలల పరిసరాలను ఈ చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచటం, విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం మనందరి బాధ్యతన్నారు. యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికీ కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలపై దృష్టి పెట్టి వారికి సరైన మార్గదర్శనం ఇవ్వాలని, మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు వెంటనే తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ, జిల్లాను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

# రైతులకు అవగాహన

**పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ.**

**ఏవో షేక్ .మహమ్మద్.**





**పెన్ పవర్, కంభం జూలై 8:**

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామాల్లో రైతులు వ్యవసాయ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్ కోరారు. కంభం మండలంలోని చిన్న కంభం దర్గా గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహమ్మద్ రైతు లందరూ పంటలకు భీమా చేయించు కోవాలని చెప్పారు. మన జిల్లాలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద 6 పంటలు, వాతావరణం భీమా కింద ప్రత్తి పంటను నోటిఫై చేయడం జరిగిందని. మొత్తం 7 రకాల పంటలకు భీమా చేయించు కోవడానికి అవకాశం ఉందని తెలిపారు. అవి 1.వరి పంటకు ఆగస్టు 15 వరకు,మిరప, మినుము,నూగు, సజ్జ, కంది పంటల కు ఈ నెల 31 వరకు, ప్రత్తి పంటకు ఈ నెల 15 లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బత్తాయి,మామిడి జామ, టిష్యూ కల్చర్ అరటి పండ్ల తోటలకి 40% రాయితీ మరియు హైబ్రిడ్ కూరగాయల సాగు కి 50% మరియు శాశ్వత కూరగాయల పందిరి లకు 50% రాయితీ పై మరియు వ్యక్తిగత నీటి కుంటలకి 50%రాయితీ పై పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు . ఈ కార్యక్రమానికి గ్రామ వ్యవసాయ సహాయకులు,పశుసంవర్ధక శాఖ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఔదార్యం

**కిడ్డీబ్యాంకులో దాచుకున్న సొమ్ముతో**

**గ్రంధాలయానికి ఆట వస్తువుల బహుకరణ**



**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

గిద్దలూరు గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలో ఎడవ తరగతి చదువుతున్న దేవిరెడ్డి. భవ్య రెడ్డి తన కిడ్డి బ్యాంకు లో భద్రపరచుకున్న సొమ్ముతో మంగళవారం గిద్దలూరుశాఖా గ్రంథాలయ మునకు అట వస్తువులును బహుకరించారు. ఈ కార్యా క్రమంలో గ్రంథపాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంధాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బి రామిరెడ్డి కార్యదర్శి ఫరూఖ్ ట్రెజరర్ పి వెంకట రామిరెడ్డి గౌరవ సలహాదారులు డి. వెంకటేశ్వర్లు డి నారాయణ రెడ్డి విశ్రాంత పంచాయితి సెక్రటరీ డి నారాయణ రెడ్డి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి వ్యాప్తిపై అవగాహన ర్యాలీ

**గిద్దలూరు పెన్ పవర్, జూలై 8**

డెంగ్యూవ్యాధి నిరోధానికి వైద్యఆరోగ్య శాఖ అవగాహన కల్పించేందుకు మాసోత్సవాలు చేపట్టింది. ఇందులో భాగంగా గిద్దలూరు పట్టణంలో వైద్యాధికారులు,సిబ్బంది స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో గిద్దలూరు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.డెంగ్యూ దోమల కారణంగా సోకుతుందన్నారు.వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా దోమల బెడద ఎక్కువవుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల ఆవాస కేంద్రాలుగా ఉండే నీటి, బురద గుంటలు, పాత రోళ్ళు, ఖాళీ కొబ్బరి బొండాలు చిప్పలు,ఫ్రిజ్ ల్లో ఉండే నిల్వనీరు తొలగించి, దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో కోటగడ్డ, జగనన్న కాలనీ అర్బన్ పిహెచ్ సి ల వైద్యాధికారులు డా.జె. సూర్య చంద్ర, డా. పి. భార్గవ రంగారెడ్డి,మలేరియా యూనిట్ అధికారి ఐ. రమేష్ సూపర్ వైజర్లు ఎం వి సుధారాణి, ఎన్, రాజేశ్వరి, బి. శ్రీనివాసులు, జి. వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ముప్పాళ్ళలో పొన్నలూరు మండలంలోని పొలం పిలోస్తుంది కార్యక్రమం





**పొన్నలూరు పెన్ పవర్ జులై 8**

ముప్పాళ్ళ మరియు సింగరబొట్లపాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రాము మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకూ పంట నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని సూచించారు . ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలియజేసారు.రైతులందరికీ తెలియజేయడం ఏమనగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 2025-26 సం,, ఖరీఫ్ సీజన్ కి గాను,పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించింది,(క్వింటాలు) వరి సాధారణం రూ.2360.00 , వరి ఏ గ్రేడ్ రూ.2389.00 , కంది 8000.0, పెసర 8768.00, మినుము 7800.00,నువ్వులు 9846.00 ప్రొద్దుతిరుగుడు 7721.00, సజ్జ 2775.00 జొన్న 3699.00, మొక్కజొన్న 2400.00 వేరుశనగ 7263.00 ,, కావున రైతులు నీటి వసతినీ బట్టి పైన తెలియపరచిన పంటలను సాగు చేసి మంచి ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. మండలంలో సాగు చేసే పంటలకు ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని (ఎకరాకు) వరికి రూ.860.00 కంది రూ .430.00 , సజ్జ రూ.156.00 మినుము రూ .205.00 నువ్వులు రూ .180.00, ఎర్ర మిరపకు రూ.4500.00 దీనికి సంబంధించి ప్రకాశం జిల్లాలో ఇ సి ఐ సి లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అనే ఇన్సూరెన్స్ కంపెనీకి రైతులు మీ ప్రీమియం చెల్లించాలని,పొన్నలూరు మండల వ్యవసాయాధికారి వి రాము తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ వ్యవసాయ విస్తరణాధికారి ఇ. సుధీర్,పశు వైద్య సహాయకులు ఎస్.ఖాదరవలి , సింగరబొట్ల పాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు వి.రాకేష్ కుమార్ రెడ్డి, పశు వైద్య సహాయకులు ఏ.తేజస్విని మరియు రెండు గ్రామాల పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 08**

పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని,జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు లోని మిరియాలపాలెం అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బందెల నాసర్ జీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి, తల్లిదండ్రులకి , యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత తుతూ మంత్రంగా కేవలం 600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఈ రాష్ట్రంలో 3900 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం 2600 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. కేటాయింపు కేటాయింపుగా ఉండిపోయింది తప్ప ఇంతవరకు ఒక్క విద్యార్థికి ఒక రూపాయి విడుదల చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల జూలై 4 నుండి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, జులై 11న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నాయకులు ఫణి రాజు, మరియా బాబు, మధు, హుస్సేన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





**పొన్నలూరు పెన్ పవర్ జులై 8**

మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పొన్నలూరులో వైసీపీ శ్రేణులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాలలో దేవుడని జన హృదయ నేత సంక్షేమ ప్రధాత అపర భగీరథుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు కాటా మల్లికార్జున, గడ్డం మాల్యాద్రి, యూత్ అధ్యక్షుడు గురుబ్రహ్మం, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి పల్లపోలు బాలకోటి రెడ్డి, జిల్లా అంగన్ వాడీ విభాగం అధ్యక్షురాలు కనపర్తి గోవిందమ్మ, జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, ప్రచార కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గౌడపేరు విజయ్, బీసీ సెల్ నాలి వంశీకృష్ణ, సర్పంచులు అనుమోలు ప్రసాద్, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, ఐటీ వింగ్ యర్రా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చల్లగోలు తిరుపతి స్వామి, పచ్చవ వంశీకృష్ణ, నేలపాటి మాధవరావు, సాదు మధు, గడ్డం వేణుబాబు, దేవరపల్లి యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

మండలంలో జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం -ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎరిక్షన్ బాబు

ప్రభుత్వ పథకాల లబ్ధిపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయ సేకరణ -జగన్ రీకాల్ కార్యక్రమంపై ఎరిక్షన్ బాబు తీవ్ర విమర్శలు.







**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 8**

పుల్లల చెరువు మండలం పిడికిటివాని పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే తమ పాలన ఉంటుందని గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినా రీకాల్ చంద్రబాబు అంటూ కార్యక్రమాలు చేపట్టడం సిగ్గుచేటని అన్నారు. వైసీపీ ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రతి ఒక్కరూ సుపరిపాలన ఫలితాలను ఆనందం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు.అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ హార్టీకల్చర్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట మొక్కలు నాటే కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రైతు పొలంలో స్వయంగా పంట మొక్కలు నాటారు. రైతులకు మొక్కల పంపిణీ, నాటే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల ద్వారా రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు సాంకేతిక సహాయం, సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు,ఎంపీడీవో, ఎంపీపీ కందుల వెంకటయ్య, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగ నారాయణ రెడ్డి,ఏపిఓ మోషే, ఎంపీటీసీ వెంగయ్య, గజ్జులి భాస్కర్, మాజీ మండల కన్వీనర్ పల్లపాటి బాదరయ్య,పుల్లలచెరువు మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో వక ఫు ఆస్తుల్లో అక్రమ నిర్మాణాలు తొలగించిన అధికారుల కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు





**పొదిలి, పెన్ పవర్, జూలై 8**

పొదిలిలో వక ఫు ఆస్తులలోని అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు మంగళవారం నాడు పట్టణ శివారు లోని ముస్లిం బోర్డు కు చెందిన ఆస్తుల్లో కొందరు అక్రమంగా ఇళ్లను నిర్మించుకున్నారు కాగా మంగళవారం నాడు అధికారులు అక్కడకు వెళ్లి అక్రమ నిర్మాణాలను తొలగింప చేశారు ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి ఆక్రమణదారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెల కొంది. అయితే అధికారులు ఏ మాత్రం రాజీ పడకుండా నిష్పక్షపాతంగా అక్కడి అక్రమ నిర్మాణాలను తొలగింప చేశారు ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి ఆక్రమణదారులతో మాట్లాడుతూ ఆక్రమణ ల తొలగింపు వల్ల నిజంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి మూడు సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు, పొదిలి, కొనకనమిట్ల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు వివేమన, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది, ముస్లిం బోట్ కు చెందిన పలువురు కూడా పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గిద్దలూరు రాచర్ల సెంటర్లోని వైయస్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎంపీపీ కడప లక్ష్మి తో పాటు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి హాజరయ్యారు. కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అడుగుజాడల్లోనే మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రతిపక్షాల స్వేచ్ఛను ప్రస్తుత ప్రభుత్వం హరిస్తుందని వారు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్ర కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబుల్ రావు, అర్ధవీడు మాజీ ఎంపీపీ గొటికె రాజేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి,చోళ్ళవీడు ఎంపీటీసీ సుబ్బరాయుడు, సత్యవోలు రంగస్వామి రెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు







**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 8**

మండల కేంద్రమైన వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం మరియు ఉప్పలపాడు, అయ్యలూరివారిపల్లి, దర్శిగుంటపేట గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించారు స్థానిక పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి మరియు ఉప్పలపాడు గ్రామంలో మల్లికార్జున్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు అయ్యలూరివారిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి కార్యకర్తలతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అలాగే డిజి పేట గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు అందరికి అందుబాటులో ఉండే విధంగా పథకాలను అమలు చేసిన నాయకుడని, అన్నదాతలకు సాగునీటి ప్రాధాన్యం పేదలకు సంక్షేమ పథకాలపై వైయస్ రాజశేఖర్ రెడ్డి చూపిన కృషిని గుర్తు చేసుకున్నారు. మహానేత రాష్ట్రానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గి రెడ్డి జయ రెడ్డి చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి మన్నేపల్లి పెద్దన్న జడ్పిటిసి మేకల శ్రీనివాసులు మితికాల గురవయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలి

**మండల అభివృద్ధి అధికారి శోభన్ బాబు**





**పొదిలి, పెన్ పవర్, జులై 8**

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా గట్టి కృషి చేయాలని మండల ఇన్ చార్జ్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు చెప్పారు. మంగళవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాల యాన్ని పంచాయితీ విభాగపు సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శోభన్ బాబు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉద్యోగులు తమ సచివాలయాల ద్వారా ప్రజలకు చక్కటి సేవలు అందించాలని కోరారు ప్రజలకు సేవలు అందించడంలో ఎటువంటి అలసత్వం వహించిన, అటువంటి వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో శోభన్ బాబు హెచ్చరించారు కార్యక్రమం లో వెలుగు ఏపీఎం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నివేశన స్థలాల లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలి

**- సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడం తో పాటు అవసరమైన ల్యాండ్ సేకరణ వివరాలను సమగ్రంగా రూపొందించాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ల కు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్ లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియతదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారికి నివేశన స్థలం కేటాయించేందుకు అవసరమైన ల్యాండ్ ను గ్రామాల వారీగా గుర్తించి వివరాలను పంపాలన్నారు. జిల్లాల్లో పిజిఆర్ఎస్ లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లో లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రిజెక్ట్ అయిన దరఖాస్తులను వంద శాతం ఆడిట్ టీం చేత తిరిగి పరిశీలన చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పై ఐవిఆర్ఎస్ సర్వేలో ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ మంత్రి మేరుగ నాగార్జున



**మద్దిపాడు మండలం ( పెన్ పవర్ జూలై 8)**

మద్దిపాడు లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మెరుగు నాగార్జున ఆయన మాట్లాడుతూ జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఏకాక వ్యక్తిగా నిలిచిపోయారు చదువు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమం జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజకవర్గ స్థాయి మండల స్థాయి అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగమనేని పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 8**

మండలంలోని సింగమనేనిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏఓ శేషారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ఆప్షన్ ఉందన్నారు . రైతు సేవా కేంద్రాలలో కొత్తగా పొలం చేయించుకున్న వాళ్ళు అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు . అలాగే వివిధ పంటలలో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి చెప్పారు . శనగ పంటలో ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల ట్రైకో ధర్మ వీరిడి విత్తన శుద్ధి చేసుకోవాలని మరియు వరి పంటలలో ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల సూడోమోనాస్ అలాగే పచ్చి రొట్టె విత్తనాలు జనుము. జీలుగా . పిల్లి పెసరా భూమిలో వేసి దున్నుకున్నట్లయితే భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెంచుకోవచ్చని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సహాయకులు . ప్రభు మరియు రైతులు పాల్గొన్నారు.



# డాక్టర్ వైయస్సార్ పేద ప్రజల గుండెచప్పుడు

## మార్కాపురంలో ఘనంగా జయంతి వేడుక











**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 8**

దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్, జువ్వి చెట్టు దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జువ్వి చెట్టు దగ్గర అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటికి చేరువ చేసిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108, రైతు సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ కె దక్కిందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అందరం అండదండగా ఉండి 2029లో ముఖ్యమంత్రిగా చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి**





**పొదిలి, పెన్ పవర్, జులై 8**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు మంగళవారం నాడు మండలంలోని తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం జరిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు అదేవిధంగా రైతులు సాగు చేసే పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి కూడా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు వ్యవసాయపరంగా రైతులకు ఎటువంటి సందేహాలు గాని, ఇబ్బందులు గాని ఎదురైతే, తమ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అమృత కళ, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కోవిలంపాడులో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**వేడుకల్లో.. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 8**

రాష్ట్రంలో ప్రజలకు చరిత్రలో నిలిచే విధంగా అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కనిగిరి మాజీ శాసనసభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. మంగళవారం కోవిలంపాడు గ్రామంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకల్లో కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల ఆర్థిక సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని అందులో భాగంగానే రైతురుణమాఫీ ,ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ ,108 సేవలు,జలయజ్ఞం, పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాలు సృష్టించి అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు, పార్టీలకు అతీతంగా అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి,ఎంపిటిసి గోను వెంకటేశ్వర రెడ్డి,గోను చంద్రశేఖర్ రెడ్డి, ఎలిక నాగేశ్వర రావు, గోను రాజశేఖర్ రెడ్డి,చోడ ఆదినారాయణ, శ్రీనివాసులు, నున్నా నారాయణ, ఇరగని మాధవ రావు,ఖాదర్ భాషా,జైలా, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలి

**వ్యవసాయాధికారి పి మధుబాబు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 8**

రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులు ఉపయోగించి భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను ఉపయోగించాలని మండల వ్యవసాయాధికారి పి మధుబాబు తెలిపారు మంగళవారం మండలంలోని దర్శిగుంటపేట మరియు అంబవరం కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంనిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ 2025 లో ప్రకాశం జిల్లాలో నోటిఫ్డి పంటలుగా వరి, కంది, సజ్జ, ఎండు మిరప, నువ్వులు, పత్తి పంటలు ఎంపిక చేశారని,వరి పంటకి ఎకరాకి 860/-,కంది పంటకి 430/- సజ్జ పంటకి 156/-ఎండు మిరప 4500/- నువ్వులు 180/- ప్రత్తి పంటకి 2100/- రూపాయలు ఎకరానికి చెలించవలెనని తెలిపారు. ప్రీమియం చెలించవలసిన రైతులు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల వద్ద పంట సాగు పత్రం తీసుకోని దానితో పాటుగా ఆధార్ కార్డు,పట్టాదారు పాసు పుస్తకం,బ్యాంకు పాసు పుస్తకం జెరాక్స్, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని సి ఎస్ సి సెంటర్ కి వెళ్లి ప్రీమియం చెల్లించవలసిందిగా తెలిపారు కౌలు రైతు కార్డుల వలన ప్రయోజనాల గురించి,పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.వి. అనూష,వి. చిరంజీవి మరియు ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

## సంతనూతలపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**డాక్టర్ మెరుగు నాగార్జున**

**మద్దిపాడు మండలం పెన్ పవర్ జూలై 8**



ఈరోజు మద్దిపాడు పార్టీ ఆఫీస్ నుండి మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున మాట్లాడుతూ బుధవారం రోజు జరగబోయే సంతనూతలపాడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాని విజయవంతం చేయాలని ప్రతి గ్రామం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తల్లి రావాలని మనవి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారు ప్రత్యేక ఆహ్వానితులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకులు సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మరియు ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుందూరి రవిబాబు రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరు కనకారావు పాల్గొంటారు ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు వైస్ ఎంపీపీలు సర్పంచులు వైఎస్ఆర్ పార్టీ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజకవర్గస్థాయి మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు చీమకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు అందరూ తప్పక హాజరుకావాలని కోరడమైనది.

## పండుగలా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**- అప్సా రాష్ట్ర కౌన్సిల్ కో - చైర్మన్ పి ప్రకాష్ బాబు**



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ను జులై 10వ తేదీన ప్రకాశం జిల్లాలోని ప్రతి ప్రైవేటు పాఠశాల పండుగ వాతావరణం లో జరుపుకుందామని ఆంధ్రప్రదేశ్ ఏపీ రాష్ట్ర ఎ.పి. ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ కో - చైర్మన్ పి ప్రకాష్ బాబు పిలుపునిచ్చారు. ఒంగోలు లోని ఎ. పి. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా సర్వసభ్య సమావేశానికి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గేరా అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కౌన్సిల్ కో చైర్మన్ ప్రకాష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రకాష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాసంస్కరణలో భాగంగా తల్లికి వందనం ప్రైవేటు పాఠశాలలు కూడా అర్హత కల్పించడం , అలాగే ప్రైవేటు పాఠశాలల్లోని ప్రతి తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అర్హత కల్పించడం అనేది చాలా గొప్ప శుభ పరిణామమని అన్నారు . గత సంవత్సర కాలంలో విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విద్యారంగ సంస్కరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్ సమావేశం 2.0 ను జులై 10వ తేదీన ప్రకాశం జిల్లాలోని ప్రతి ప్రైవేటు పాఠశాల పండుగ వాతావరణం లో జరుపుకుంటాయని, అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు చేశారని తెలియజేశారు. ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం విజయవంతం చేసి రాష్ట్రంలోనే అత్యధిక మంది పాల్గొని విజయవంతం చేసి జిల్లాల్లో ప్రకాశం జిల్లా ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రతి ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు గేరా అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రకాశం జిల్లాలోని ప్రతి ప్రైవేటు పాఠశాల కట్టుబడి ఉంటుందని, ప్రభుత్వ నియమావళికి తగినట్లుగా నడుచుకుంటుందని, అలాగే ప్రకాశం జిల్లా విద్యా శాఖకు , రాష్ట్ర విద్యాశాఖకు, ప్రకాశం జిల్లా ప్రవేట్ పాఠశాలలు తమ వంతు సహకారాన్ని ఇచ్చి తప్పనిసరిగా ప్రకాశం జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపటానికి ప్రతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సెక్రటరీ కె శివకోటిరెడ్డి, ఒంగోలు నగర అధ్యక్షులు ఈ వి ఎస్ లక్ష్మి, జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, ఇనమనమెల్లూరు సాయి, జిల్లాలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## సంక్షోభంలో సంక్షేమం అమలు చేసిన ఘనత కుటమిదే

**సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన -రాచర్ల మండలంలో ఎమ్మెల్యే ముత్తుములకు ఘనస్వాగతం**

**ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం -చంద్రన్న పాలనలో ప్రతి ఇంట్లో ఆనందాల వెలుగులు**







**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాచర్ల మండలంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పర్యటన కొనసాగింది. రాచర్ల మండలంలోని సత్యవోలు, యడవల్లి, గుడిమెట్ట, సోమిదేవిపల్లె గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది, గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలవర్షం కురిపించి, శాలువాలు వేసి, హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో సాదరంగా ఆహ్వానించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రభుత్వం పై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణి చేశారు.. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై ముఖాముఖి నిర్వహించి.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, స్థానిక నాయకులు దూదేకుల సయ్యద్మియా, మాజీ సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ ఈదుల సుజాత, పందనబోయిన శ్రీను, భవనం పుల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇరగనబోయిన రంగలక్ష్మమ్మ, సర్పంచ్ రెడ్డి కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి, కప్పేట వెంకటేశ్వర రెడ్డి, రమణ, ఖాదర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా తల్లి దండ్రుల సమావేశం

**పాఠశాల నిర్వహణకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలి**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

గిద్దలూరు పట్టణంలో ని యాదవ బజారులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆనెల 10 న మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. గౌస్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని , విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు . ఇందులో విద్యార్థిని , విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, దొక్కసీతమ్మ మధ్యాహ్నం భోజనం, నాణ్యమైన విద్య విద్యార్థుల ప్రగతి తదితర అంశాలపై సమావేశంలో చర్చ ఉంటుందని , వీటిపై తగిన సూచనలు , సలహాలు ఇవ్వాలని తెలిపారు. తల్లిదండ్రుల సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిస్కారానికి కృచేస్తామని గౌస్ భాష తెలిపారు , తల్లిదండ్రులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.



## నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

**మాజీ ఎమ్మెల్యే కందుకూరు వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా**



**కందుకూరు పెన్ పవర్, జూలై 8:**
ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికావు ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో ఇళ్లపై దాడులు సరికాదని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇంట్లో ఫర్నిచర్, సామాగ్రి వస్తువుల న్నిటిని పూర్తిగా నేలమట్టం చేసి ఇంట్లో ఒంటరిగా ఉన్న ప్రసన్నకుమార్ రెడ్డి తల్లిని కూడా పక్కకు నెట్టేసి అల్లరి మూకలు భయభ్రాంతులకు గురిచేస్తూ ఈ దాడులకు తెగబడ్డారు అని అన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలో ఎన్నడు ఇలాంటి దాడులు చూడలేదు అని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్ సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని బుర్రా మధుసూదన్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసి ఆయనకే రక్షణ లేకుండా చేస్తే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని బుర్రా ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసిన వారిని మేము అధికారం లోకి వచ్చాక ఎవరిని వదిలిపెట్టబోమని చట్టం ముందు కచ్చితంగా దోషులుగా నిలబెడతామని తెలిపారు.

## నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

**-ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు**

**కందుకూరు పెన్ పవర్, జూలై 8**



ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికావు ప్రశాం తమైన నెల్లూరు జిల్లాలో ఇళ్లపై దాడులు సరికాదని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. ఇంట్లో ఫర్నిచర్, సామాగ్రి వస్తువులన్నిటిని పూర్తిగా నేలమట్టం చేసి ఇంట్లో ఒంటరిగా ఉన్న ప్రసన్నకుమార్ రెడ్డి తల్లిని కూడా పక్కకు నెట్టేసి అల్లరి మూకలు భయభ్రాం తులకు గురిచేస్తూ ఈ దాడులకు తెగబడ్డారు అని అన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలో ఎన్నడు ఇలాంటి దాడులు చూడలేదు అని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్ సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని తూమాటి మాధవరావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసి ఆయనకే రక్షణ లేకుండా చేస్తే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని తూమాటి ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టబోమని చట్టం ముందు కచ్చితంగా దోషులుగా నిలబెడతామని తెలిపారు. ఈరోజు తప్పించుకున్న రేపటి రోజున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక వారందరికీ కఠిన శిక్ష విధిస్తామనీ హెచ్చరించారు.

## కందుకూరు మహిళల ఆనందానికి బీసీ కార్పొరేషన్ చేయూత

**ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ కమీషనర్ అనూష**



**కందుకూరు పెన్ పవర్, జూలై 8**
పట్టణంలోని మహిళల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ వర్గాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని కందుకూరు మున్సిపల్ కమీషనర్ కె అనూష మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. కమీషనర్ అనూష శిక్షణ కేంద్రాన్ని సందర్శించి తమ సమస్యలను స్వయంగా వినడం పట్ల మహిళలు అంతులేని సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఉపాధి మార్గం చూపే శిక్షణ పట్ల వారు తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈకార్యక్రమం ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించి , ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బీసీ కార్పొరేషన్ అందిస్తున్న తోడ్పాటును కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడుతుందని , దీని ద్వారా చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించి కుటుంబాలకు అండగా నిలుస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. కమీషనర్ అనూష మహిళలలో స్ఫూర్తిని నింపి , శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కమీషనర్ అనూష వెంట కుట్టు మిషను కో ఆర్డినేటర్ కల్లూరి శైలజ , ట్రైనర్లు ఉన్నారు.

# సంక్షేమ పథకాల ఆద్యుడు వైయస్సార్

## బుర్రా మధుసూదన్ యాదవ్ -ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు









**కందుకూరు పెన్ పవర్, జూలై 8**
తెలుగు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైయస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన పథకాలు చేసిన అభివృద్ధి వైఎస్ఆర్ ను పేద ప్రజల గుండెల్లో చిరంజీవిగా మరపురాని మహానేతగా నిలబెట్టాయని అన్నారు. ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసిన ఘనత వైయస్సార్ కి దక్కుతుందన్నారు. మహానేత వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి తండ్రిగా తనయుడుగా సంక్షేమ పథకాలను నేరుగా వారి ఖాతాలో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య చీమల వెంకటరాజా ఈదర రమేష్ అప్పన బోయిన రాజేష్, గంగిరెడ్డి, షేక్ రఫీ,బిల్లా రమణయ్య, యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, పాటి రమేష్, ముప్పవరపు కిషోర్, అయ్యన్న రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, పువ్వాడి రమణయ్య, షేక్ రహీం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం**





**కందుకూరు పెన్ పవర్, జూలై 8:**
పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామా, వార్డులలో సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ బూత్ లెవెల్ మరియు గ్రామం వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం యొక్క ఏడాది పాలనపై సంతృప్తి, విశ్వాసం స్పష్టంగా కనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రం, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది అనే ధైర్యం ప్రజల్లో నెలకొంది. ప్రచారంలో భాగంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ పునరుద్ధరణ, పింఛన్ల పెంపు పథకాలు అర్హులకి సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కు ఏమైనా సమస్యలు ఉంటే కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి తెలియజేసి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని పార్టీ నాయకులు ప్రజలకు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి మధుబాబు ముప్పవరపు వేణు కాకుమాని మాల్యాద్రి వాక రాజారెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరు శైలజ, దాక్షాయిని, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు గ్రామ వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం -మాదాల లక్ష్మీ నరసింహం



**వలేటివారిపాలెం పెన్ పవర్, జూలై 8**
రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని వలేటివారిపాలెం టిడిపి మండలాధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం అన్నారు. మండల పరిధిలోని పోలినేనిపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సుపరిపాలనలో ఒక అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. ఏడాది పాలనలోనే కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఏడాదిలోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు గత ప్రభుత్వ పాలన ను చంద్రన్న పాలన ను బేరీజు వేసుకోవాలని కోరారు. పింఛన్ల పెంపు, ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం, ఆగస్టు 14 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, త్వరలో రైతులకు రైతు భరోసా అందజేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు చెప్పిన విధంగా మెగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మానికొండ కొండయ్య, యూనిట్ ఇంచార్జి శామీర్ పాలెం సర్పంచ్ నవులూరి రాజా రమేష్, గ్రామ ఉపసర్పంచ్ మాదాల చిరంజీవి, డేగ మాలకొండయ్య, మాజీ సర్పంచ్ ఎండ్లూరి ఏసు, కంచర్ల మాధవ, నర్సింగరావు, హరిబాబు, రమేష్, చినకొండయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 22వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం



**కందుకూరు పెన్ పవర్, జూలై 8**
సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం 22వ వార్డు సుల్తాన్ మొహిద్దిన్ నగర్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి పెన్షన్ అందుతుందా లేదా ఉచిత గ్యాస్ సిలిండర్ డబ్బులు పడుతున్నాయా లేదా వారింట్లో ఏమి సమస్యలు ఉన్నాయి తెలుసుకొని ఆ సమస్యలు వ్రాసుకుని ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాన్ని తెలుసుకొని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, నిడమనూరు మాల్యాద్రి, మల్లెల రమణయ్య, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓగూరులో వైయస్సార్ జయంతి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జూలై 8**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఓగూరు గ్రామంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైయస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. వైయస్ కాలంలో సకాలంలో వర్షాలు పడుతూ రైతులు ఆనందంగా ఉండేవారని అన్నారు. ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సమపాలనలో చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో దేవుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి అన్ని కులాలలో పేదలకు విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు తొట్టెంపూడి శ్రీనివాసులు, యనమద్రి కొండమ్మ,చీమల రాజా, దగ్గుమాటి కోటయ్య, చల్లా శ్రీనివాసు,అల్లం బాల్లయ్య, గొర్రుముచ్చు వెంకటరావు,యనమద్రి మాచర్ల,దగ్గుమాటి నాగరాజు, పల్లె వెంకటరావు,దగ్గుమాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## తాళ్లపల్లె గ్రామంలో పండ్ల మొక్కలు నాటిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 8**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద వేసిందని , రైతును రాజు ను చేయటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, తాళ్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, డ్వామా ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొలంలో జామ చెట్లను నాటారు,. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యాన వన పంటలు పండించే రైతులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసాగా ఉంటుందని, జామ, మామిడి పండ్ల మొక్కలు వేసే రైతులకు మొక్కలు ప్రభుత్వమే ఉచితంగా అందచేసి, నాటించటం, నీరు అందించటం, కూలీలు వంటి ప్రతీ విషయంలో ప్రభుత్వమే సహకారం అందిస్తుందన్నారు. రైతులు ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా డ్రిప్ ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. పలు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా లాంటి ఎన్నోపథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ఎటువంటి సమస్యలైన పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ఎంపీడీఓ రమణారెడ్డి, హార్టికల్చర్ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, మండల నాయకులు, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పామూరులో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్



**పామూరు, పెన్ పవర్, జూలై08**

అనుమతులకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తే పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలను కాట్పా యాక్ట్ ప్రకారం సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని దుకాణా దారులను ఎస్.ఐ. టి. కిషోర్ బాబు హెచ్చరించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ. ఏఆర్. దామోదర్ ఐపీఎస్ ఆదేశాలమేరకు కనిగిరి సబ్ డివిజన్ డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనలతో మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ సలహాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణం లోని పాఠశాలలో, కళాశాలల సమీపంలో ఉన్న షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు నిర్వహించారు. పామూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని పాఠశాలలు, కళాశాలలకు 100 గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి దుకాణంలో ఎస్సై టి కిషోర్ బాబు తన సిబ్బందితో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనంతరం ఎస్.ఐ .టి కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, అటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ. టి. కిషోర్ బాబు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌కు అందరూ ఆహ్వానితులే



**దొనకొండ జూలై 8 పెన్ పవర్**

మండలంలో ని పోలేపల్లి లో ఈరోజు ఉదయం తేదీ 10.07.2026న జరుగబోవు తల్లి దండ్రులు ఆత్మీయ సమావేశం ఎం ఈ జి ఏ పి టి ఎం నకు రావలిసినదిగా మండల విద్యాశాఖాధికారి అయిన యన్.సాంబశివరావు షేక్ అమీర్ , మండల విద్యాశాఖాధికారి 2 వారిని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల పోలేపల్లి ఎస్సీ కు , రావాల్సిన దిగా కొరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అదిమూలపు.ప్రభుదాసు పాఠశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 8**

సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని చుండి తేదేపా నాయకులు అన్నారు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం చుండి గ్రామంలో ఇంటింటి కి నిర్వహించారు. ఈ సందర్భంగా సంవత్సరం పాలన యొక్క పనితీరు గురించి వివరించి ప్రజాభిప్రాయం సేకరించి నమోదు చేశారు . ఈ కార్యక్రమం లో కందుకూరు నియోజకవర్గం తెలుగు యువత ప్రధానకార్యదర్శి, కామినేని అశోక్, చుండి గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు,మండలం ఐటీడీపి అధ్యక్షులు మేకల అశోక్, బూత్ ఏజెంట్ లు కామినేని అనిల్, కామినేని బలకృష్ణ, మాజి ఉప్పసర్పంచ్ కామినేని వీరయ్య, కామినేని రాజేష్ చొప్పర మాల్యాద్రి చొప్పర వీరప్రసాద్, చొప్పర వసంతరావు,గొర్ల బాలయ్య, కామినేని వంశీ, జగదీశ్, రామయ్య, కామినేని మల్లికార్జున , అశోక్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాల పంపిణీ

### ప్రభుత్వ పథకాల గురించి వివరించిన బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 8**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రం లోని బూత్ నెంబర్లు 83, 84, 85 లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమమును నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఇంటింటికి వెళ్లి తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం పథకం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లు, ఇల్లు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహాలు అమలు చేశారని అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకము అమలు చేస్తారని తెలిపారు రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలిచిన ఏడాది పాలనలో మండల కేంద్రంలోని పలు వీధులలో సీసీ రోడ్లు పూర్తి చేశారని గుర్తు చేశారు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు పి -4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు ఎన్సీ మాలకొండయ్య, కోనంగి వెంకట కొండయ్య, చావా చంద్రశేఖర్, బత్తుల వెంకటాద్రి, కామనబోయిన వెంకటస్వామి, బండారు వెంకట్రామయ్య, బండారు పెద్ద వెంకటేశ్వర్లు, దేవండ్ల నాగరాజు, ఓర్చు ఆదినారాయణ, బత్తుల బాలయ్య, బండారు వెంకటయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాలపట్ల అప్రమత్తంగా ఉండాలి -సీఐ అస్సాన్





**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 08**

త్రిపురాంతకం మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన తెలియజేస్తున్న సీఐ అస్సాన్ ఎస్ఐ శివ బసవరాజు. ఈ సందర్భంగా సీఐ అస్సాన్ మాట్లాడుతూ ఇంటర్నెట్ ఉపయోగించే తరుణంలో వ్యక్తులు సైబర్ నేరాలకు బాధితులుగా మారుతున్నారు. సైబర్ నేరగాళ్లు వ్యక్తులు యొక్క డేటాను మార్చడానికి, సమాచారాన్ని దొంగిలించడానికి, బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా సైబర్ నేరస్తులు వ్యక్తి నుండి డబ్బు దోచుకోవడానికి డిజిటల్ వేదికగా అనేక మార్గాలలో మోసపూరితమైన మాటలతో పరిచయస్తులుగా మారి ఉంటున్నారని ఈ విషయంలో తగిన జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అధికంగా ఉపయోగించే ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో స్నేహపూర్వకంగా ఉండి వ్యక్తుల యొక్క గోప్యతను సేకరించి, వ్యక్తుల జీవిత తప్పులను బలహీనతలను తెలుసుకొని, బెదిరింపులకు డబ్బు దోపిడీకి పాల్పడుతున్నారని, అలాంటి విషయంలో వ్యక్తులు సుపరిచితులు ఎవరో అపరిచితులు ఎవరో మెలకువ కలిగి ఉండాలని అన్నారు. అలాగే మీరు ఇలాంటి నేరాలకు పాటుపడకుండా, సైబర్ నేరాలు చేయాలనే ఆలోచన రాకుండా, చదువులో ఉన్నంత స్థాయిలో రావాలని, మీ వ్యక్తిగత రహస్యాలను, విలువైన సమాచారాన్ని, పాస్వర్డ్లు, ఓటీపీలు, ఎవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకుండా మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని భావించి సైబర్ నేరగాళ్ళకి తప్పు చేసే అవకాశం ఇవ్వకుండా మీకు మీరే బాధ్యత వహించాలని అన్నారు.

## జాప్యం లేకుండా ప్రభుత్వ పథకాలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) ఆర్. గోపాలకృష్ణ - వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు దిశా నిర్దేశం






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

ప్రజలకు రెవెన్యూ సేవలతో పాటు లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడంలో ఎలాంటి జాప్యం లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనము నుంచి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల కింద లబ్ధిదారులను గుర్తించటం, ఈ - కెవైసీ పూర్తి చేయటం, ఆర్థిక ప్రయోజనం లభించడంలో సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టాలనీ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా సచివాలయ సిబ్బంది పనితీరును సమగ్రంగా పర్యవేక్షించాలని మండల స్థాయి అధికారులకు ఆయన చెప్పారు. ఆరేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు మంజూరు చేయడంలోనూ జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చిన్నారులకు ఆధార్ కార్డుల జారీ ప్రక్రియను నేరుగా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ గుర్తు చేశారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులలో కేవలం మరో 1400 పెండింగులో ఉన్నాయని, వీటిని కూడా త్వరగా క్లియర్ చేయాలని ఆయన చెప్పారు. జూలై నెలలో ఇప్పటివరకు 85 శాతం రేషన్ సరుకులను షాపుల ద్వారా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో ఐదు రోజుల్లోనే పూర్తిస్థాయిలో రేషన్ సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. గడువు వరకు వేచి చూడకుండా ఈ దిశగా ప్రజలను కూడా మోటివేట్ చేయాలని ఆయన చెప్పారు. రెవిన్యూ సేవలలో ఆన్లైన్ సబ్ డివిజన్ , ట్రాన్సాక్షన్ మ్యూటేషన్, కరెక్షన్ మ్యుటేషన్ కూడా సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సి.సి.ఆర్.సీ. కార్డుల జారీని వేగవంతం చేయాలని చెప్పారు. హౌసింగ్ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు మొదటి వారంలో గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నందున ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మెటీరియల్, బిల్లుల చెల్లింపు విషయంలో సమస్యలు లేనందున ఎంపీడీవోలు, హౌసింగ్ ఏ.ఈ.ఈ.లు ప్రత్యేక దృష్టిసారించి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల మొబిలైజేషన్, వ్యవసాయ అనుబంధ పనుల పై ప్రత్యేక దృష్టి సారించాలని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్ తవ్వకాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రోజువారీ సగటు వేతనం రూ. 251 గా ఉందని, దీనిని కనీసం రూ.275 కు తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఐ.వి.ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ చేస్తున్నందున ప్రజల్లో సంతృప్తిస్థాయి కనీసం 80 శాతానికి తగ్గకుండా చూడాలని, ఈ దిశగా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువు ప్రకారం గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల శుభ్రం , క్లోరినేషన్ చేయించాలని చెప్పారు. ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలను పగడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నయుడు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, డీఎస్ఓ పద్మశ్రీ, హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అగ్రహారంలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు





**పొన్నలూరు పెన్ పవర్ జులై 8**

మండలంలోని కె అగ్రహారం గ్రామంలో మంగళవారము దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు రాష్ట్ర ఆర్టిఐ సెక్రెటరీ పిల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పల్నాటి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ డీలర్ మహేష్ గోపిరెడ్డి శేఖర్రెడ్డి పొన్నలూరు మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు ముళ్ళమూరి గోపిచౌదరి అన్ని గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ జయప్రదం చేయండి



**దొనకొండ జులై 8 పెన్ పవర్**

మండల కేంద్రంలో19 జులై 2025వ తేదీన దొనకొండలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆటో అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ గ్రీన్ అంబాసిడర్స్ పంచాయితీ వెలుగు విఒఏ బిల్డింగ్ ముఠా సివిల్ సప్లై ముఠా ఉపాధి హామీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరూ ఈ సమ్మె ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం .ఈ సమ్మె ప్రదర్శన దొనకొండ బస్టాండ్ ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి తాసిల్దారు ఆఫీస్ వరకు ర్యాలీ జరుగును.

**కార్మికుల ముఖ్యమైన డిమాండ్స్.**

1. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి , కార్మిక చట్టాలు పునర్దించాలి.
2. 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి.
3. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
4. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.
5. రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన బి. ఎన్ .ఎస్. చట్టాన్ని రద్దు చేయాలి.
6. సంఘటిత రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలి.
7. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.
8. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలి.

9 జులై 2025వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయవలసిందిగా సిఐటియు దొనకొండ మండలకు కార్యదర్శి చిరుపల అంజయ్య కోరుతున్నారు.

## చలం పొలం పిలుస్తుంది





**పామూరు, పెన్ పవర్, జూలై08**

మండలం లోని చిలంకూరు గ్రామంలో రైతు సేవ కేంద్రంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి అబ్రహం లింకన్ పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శాఖ అధికారి మాట్లాడుతూ భూమి లేకుండా పంట పండిస్తున్న ప్రతి ఒక్కరి రైతు కౌలు కాట్ తప్పనిసరిగా తీసుకోవాలని. ప్రభుత్వం నుండి ఏ ఒక్క రాయితీ రావాలని కౌలు కార్డ్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు అదేవిధంగా ఖరీఫ్ సీజన్ సంబంధించి రేట్లు నిర్ణయించబడింది . ఇందులో భాగంగా కందికి ఎకరానికి 430 రూపాయలు బీమా చెల్లిస్తే రు 21,500 రైతుకు ప్రభుత్వం నుండి చెల్లిస్తుంది . వరికే రు 860 రూపాయలు చెల్లిస్తే 43 వేల రూపాయలు బీమా సొమ్ము వస్తుందన్నారు. సజ్జలకు 180 రూపాయలు అదేవిధంగా అన్నదాత సుఖీభవ కింద ప్రభుత్వం ద్వారా 20000 రైతుకు అకౌంట్లో బీమా చేయడం జరుగుతుందన్నారు. మీ పేరు లిస్టులో లేకపోతే దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రం సంప్రదించి డాక్యుమెంట్ ఇచ్చినట్లయితే అన్నదాత సుఖీభవ వస్తుందని రైతులకు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ కోరారు . అనంతరం సజ్జ పది రోజుల అంటను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ వై మల్లికార్జున, కోటిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# 10న మెగా తల్లిదండ్రుల సమావేశం పండుగలా ఘనంగా నిర్వహించాలి

**మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 8**

మండలంలోని పాఠశాలల్లో ఈ నెల 10న నిర్వహించబోయే మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని పండుగలా ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు అన్నారు మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమునకు హాజరయ్యే విధంగా చూడాలని, తల్లిదండ్రుల సమావేశం రోజున ప్రతి విద్యార్థికి మొక్కలను పంపిణీ చేసి తల్లిదండ్రుల సమక్షంలోనే విద్యార్థులతో మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు పాఠశాల వారీగా కేటాయించిన మొక్కలను సజీవముగా పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, విద్యార్థుల పేరుతో మొక్కలు నాటి సంరక్షించాలిసిందిగా ఆదేశించారు ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వివిధ రకాల 2400 మొక్కలను పంపిణీ చేశారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి



**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 8**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మండల కేంద్రమైన కొనకనమిట్లలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మురళీ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో శిఖరాలకు చేరిందని కొనియాడారు.రైతులకు ఉచిత విద్యుత్,పేదల కోసం ఆరోగ్యశ్రీ,విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక ప్రజాసేవా కార్యక్రమాలు ప్రారంభించి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.అనంతరం వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ తన జీవితాన్ని అంకితమిచ్చిన మహానేత అని,ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిందనీ కొనియాడారు.ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన ప్రజా నాయకుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ఆర్ జయంతిని వేడుకగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డు సాధించిన ఒంగోలు చిన్నారి

**అభినందించిన జిల్లా ఎస్పీ**




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూన్ 8**

ఒంగోలు పట్టణంలోని సత్యనారాయపురంకి చెందిన అంబటి ఖశ్వి అనే చిన్నారి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్నానం సాధించింది. ఒక సంవత్సరం ఐదు నెలల (17 నెలలు) వయస్సులోనే 24 వేర్వేరు కేటగిరీలలో 650 కి పైగా ఇంగ్లీష్ పదాలను మాట్లాడగలగడం ద్వారా "నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" లో స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ అంబటి ఖశ్వి నిను ప్రత్యేకంగా అభినందించారు. ఇది చిన్నారుల విభాగంలో ప్రపంచస్థాయిలో అత్యుత్తమ రికార్డుగా గుర్తింపు పొందింది. గతంలో ఉన్న రికార్డును నాలుగు సంవత్సరాల మూడు నెలల చిన్నారి 300 పదాలు మాట్లాడిన ఘనతను అంబటి ఖస్వీ అధిగమించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాప తల్లిదండ్రులు సాయికుమార్, ప్రణతి, తాతయ్య ,నానమ్మలు శివాజీ గణేష్, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

# పామూరులో ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు





**పామూరు, పెన్ పవర్, జూలై08**

వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది ముఖ్యంగా ఆరోగ్య రంగంలో 'ఆరోగ్యశ్రీ' పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ రోడ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించి వైయస్సార్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఓటమికి తావులేని నేత వైయస్సార్. 31 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమిని చూసి లేరు. ఆయన 6 సార్లు ఎమ్మెల్యే గా, 4 సార్లు ఎంపీ గా విజయం సాధించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన నేతగా ఆయనకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆర్థిక సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని అందులో భాగంగానే రైతురుణమాఫీ, ఆరోగ్యశ్రీ,, 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఫలితంగా 2004లో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచిందని గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ బాష, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, చెనికల శ్రీనివాసులు, తాతపూడి రాము, శ్రీరామ శ్రీనివాసులు, గంధం ఏసు రత్నం, మిరియం రామారావు, ముడియాల అనంతరెడ్డి,కందుల శివరామిరెడ్డి, బద్రిస్వామి రంగారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, షేక్ నాయబ్ రసూల్,మోరబోయిన రాధాకృష్ణ, మంచికంటి మధుసూదన్ రావు, పబ్బత్తి సూరి, బివి రెడ్డి, రాగిపిండి సత్యం,మారాంరెడ్డి మాలకొండారెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, పోలు బాలిరెడ్డి, బాలిరెడ్డి,పిరికిటి వెంకటనారాయణ, చల్లా నారాయణ, సీదనబోయిన గిరిబాబు, సూరిపోగు నారాయణ, కర్రా కృపనాధం, కోడూరి రామసుబ్బారెడ్డి, బద్దెపూడి జార్జి, కుమ్మరికుంట శాంసన్, తుమ్మా పిచ్చిరెడ్డి, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఉడుముల ఆదినారాయణ రెడ్డి, తుపాకుల ఆంజనేయులు రెడ్డి,మాలెం అంజిరెడ్డి,షేక్ ఆరిఫ్, కందుల మహేంద్ర, తాళ్ల నాగేశ్వరరెడ్డి, మూలే కోటిరెడ్డి, పోలు మోహన్ రెడ్డి, థమ్సప్ మహబూబ్ బాష,షేక్ రసూల్, షేక్ రసూల్ ఖాన్, షేక్ నాగూరు బాష, కందుల సుబ్బారెడ్డి, కోటపాటి రమణారెడ్డి, కోటపాటి వెంకటస్వామి రెడ్డి,సోమిరెడ్డి బోసు, గడ్డం వెంకటనారాయణ రెడ్డి,వెగ్గలం బాలబ్రహ్మాచారి, వేండ్లూరి సాల్మన్, దాసరి సత్యం, తెలుకుట్ల శ్రీనివాసులు,కొల్లా రమణయ్య, నక్కా మాల్యాద్రి రెడ్డి, పొలుబోయిన నరసింహ రావు, ఎర్రగొర్ల మల్లికార్జున,మన్నెం మాధవరావు, సుత్తినేని రమణయ్య, పిక్కిలి మస్తానయ్య, వేముల గురుస్వామి,షేక్ రసూల్,పాలేటి ప్రేమ కుమార్,సూరిపోగు మాల్యాద్రి,సోషల్ మీడియా సభ్యులు మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, చేనికల వెంగాళరావు, వేముల రమణయ్య,నరేష్, బోయల్లా మహేష్, జక్కు శ్రీనివాసుల రెడ్డి, బోయల్లా తిరుపతి రెడ్డి, బోయల్లా మాధవ, బోయల్లా మహేంద్ర,కసిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, రాగిపిండి తిరుపతి రెడ్డి, త్రినాధ్, షేక్ వసీమ్, పందిటి గురవయ్య, పందిటి దానయ్య, కాటం వెంకటేశ్వర రెడ్డి, తాతిరెడ్డి రమణారెడ్డి, కాకు ఆదినారాయణ,ఇర్రి శ్రీనివాసుల రెడ్డి, కరణం వెంకట్రావు, గోవిందు కొండారెడ్డి, దొడ్డా చెంచయ్య, దొడ్డా నాగభూషణం, మొగల్లూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి ఇన్ పవర్ జులై 8**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఘనత ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31 వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ఆయన సందర్భంగా ప్రజలకు అందిన పథకాలు, వ్యక్తిగత సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన మహోన్నత కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, ప్రజల యొక్క సమస్యలు అడిగి అధిష్టానానికి తెలియపరిచేలా యాప్ లో నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని టిడిపి నాయకులు, బూత్, యూనిట్ ,క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# రైతులు మామిడి మొక్కలు నాటడం ప్రయోజకరం

**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**











**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జులై 8**

మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం మండలంలోని జమ్మనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మామిడి మొక్కలను రైతులతో కలిసి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొలాలలో నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో రైతులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మొక్కలలో దానిమ్మ,బత్తాయి మరియు సీతాఫలం మొక్కల్ని నాటడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అవి ఫలాలను ఇవ్వడం లేదని అందుకే దూర దృష్టితో ప్రతి ఒక్కరూ మామిడి మొక్కలను తమ పొలాలలో నాటాలని కోరారు. తద్వారా నాలుగు సంవత్సరాల తర్వాత ఫలసాయం ద్వారా దాదాపు 40 సంవత్సరాలు వరకు ఆదాయం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని మామిడి మొక్కలను రైతులు నాటాలని సూచించారు.అనంతరం జమ్మనపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే కి ఉపాధ్యాయులు, విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. వారితో మాట్లాడుతూ వెనుకబడిన మన ప్రాంతంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యాబోధన నేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు ఇవాళ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఎదుగుతున్నాయని అన్నారు. ఉపాధ్యాయులు కూడా తమ సమయాన్ని ఎక్కువ వెచ్చించి విద్యార్థులను అత్యున్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఇటీవల నియోజకవర్గంలోని అందరూ మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించానని వారితో 10వ తరగతిలో 580 మార్కులకు పైగా సాధించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లక్ష రూపాయల బహుమతిగా తన సొంత నిధులను వెచ్చిస్తానని మాట ఇచ్చానని అన్నారు. ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేస్తానని, విద్యార్థులకు అనువైన సమయంలో ప్రతి ఒక్క విద్యార్థికి యోగ బోధించాలని మండల విద్యాధికారులకు సూచించానాని,అది త్వరలోనే అమలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి యొక్క భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, జమ్మలపల్లి గ్రామస్తులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఎంపీ చెరువు సర్పంచ్ మృతి



**బేస్తవారిపేట, పెన్ పవర్ జులై 8:**

మండలంలోని మదనపులల చెరువు గ్రామ సర్పంచ్ గా పనిచేస్తున్న తాళ్ల అరుణ (41)అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది.; రెండు వారాల క్రితం అనారోగ్యంతో మార్కాపూర్ లోని ప్రైవేట్ పాఠశాలలో ఆపరేషన్ చేయించుకున్నారు. అరుణ భర్త తాళ్ల శ్రీనివాస్ రెడ్డి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తూ మొదటి నుండి తెలుగుదేశం పార్టీ మద్దతుగా ఉన్నారు. 2016 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి మద్దతుతో ఎంపీ చెరువు సర్పంచ్ గా పోటీ చేసిన; తాళ్ల అరుణ ప్రత్యర్థి సూరం సుజాత చేతిలో ఓటిపాలయ్యారు. అప్పటినుండి టిడిపి మద్దతుదారులుగా ఉన్న తాళ్ల అరుణ 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. అప్పటినుండి; మదన; పుల్లలచెరువు సర్పంచిగా కొనసాగుతున్నారు.మృతి చెందిన అరుణకు ఒక కుమార్తె కలదు. కుమార్తెను స్వగ్రామంలోనే ఆర్మీ ఉద్యోగికి ఇచ్చివివాహం జరిపించారు. సర్పంచ్ మరణ వార్త తెలుసుకున్న మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అరుణ; పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం సాయంత్రం అరుణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అరుణ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని మండలంలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అరుణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, కంభం మార్కెట్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, చంద్రబాబునాయుడు పల్లి సర్పంచ్ శ్రీనిశ్వర్ రెడ్డి, మండలంలోని పలువురు సర్పంచులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

# బిఎల్‌వోలకు శిక్షణ

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 8**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గములలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 108-ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం, 1వ బ్యాచ్ కి 50 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డిఓ ఒంగోలు తహశీల్దార్ ఒంగోలు అర్బన్, రూరల్, ఎంపిడిఓ ఒంగోలు మరియు ఎన్నికల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# మారుతీ డిస్కౌంట్ ఆఫర్.. బాలెనో కార్లపై రూ.లక్ష 10వేలు తగ్గింపు.. వివరాలివే




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రస్తుతం ఆటో కంపెనీలు తమ అమ్మకాలను పెంచుకునే పనిలో ఉన్నాయి. చైనా నుంచి కొన్ని ముఖ్యమైన మెటీరియల్స్ షార్టేజీతో ఇబ్బంది పడుతున్న భారత ఆటో రంగం దానిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఈక్రమంలోనే పండుగలకు మునుపే కార్ కంపెనీలు ఆకర్షనీయమైన తగ్గింపులను ప్రకటిస్తున్నాయి. తాజాగా మారుతీ సుజుకీ ఇండియా జూలైలో తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోపై రూ.లక్ష10 లక్షల వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.45,000 నగదు తగ్గింపు ఉంది. కంపెనీ బాలెనో పెట్రోల్, సీఎన్‌జీ వేరియంట్‌లపై ఈ తగ్గింపును అందుబాటులో ఉంచింది. ప్రస్తుతం కారు ఎక్స్ షోరూమ్ ధర రూ.6లక్షల 70 వేలుగా ఉంది. పైగా ఈ మోడల్ దేశంలో అమ్ముడైన కార్లలో టాప్ టెన్ స్థానంలో కొనసాగుతోంది.ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ 360 డిగ్రీస్ కెమెరా.. 9 -అంగుళాల స్మార్ట్‌ప్లే ప్రో ప్లస్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఈ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేలను సపోర్ట్ చేస్తోంది. బాలెనోలో 1.2-లీటర్, నాలుగు సిలిండర్ల K12N పెట్రోల్ ఇంజన్ ఉంది. భద్రత విషయానికి వస్తే.. మారుతి బాలెనో 6 ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్-స్టార్ట్ అసిస్ట్, 360- డిగ్రీ కెమెరా, %జుదీణ%తో ABS, ISOFIX చైల్డ్ సీట్ యాంకరేజ్, రివర్సింగ్ కెమెరా, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. అయితే ఆఫర్ పూర్తి వివరాల కోసం మీ నగరంలోని మారుతీ డీలర్లను వెంటనే సంప్రదించి తెలుసుకోండి.

# రష్మికపై నిప్పులు చెరిగిన కొడవ నటీనటులు.. అసలేం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** నేషనల్ క్రష్ , యువ నటి ' రష్మిక మందన్న' అంటే అభిమానుల్లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. భాషలతో సంబంధం లేకుండా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. వరుస సినిమాల ఆఫర్స్ తో ఫుల్ బిజీగా ఉంది. కనీసం తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కూడా గడిపేందుకు కూడా టైం దొరకడం లేదని తన సినీ లైఫ్ గురించి ఇటీవల చెప్పుకొచ్చింది. అయితే తాజాగా ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టాయి. కూర్గ్స్ అని పిలవబడే తన కొడవ సామాజికవర్గం నుంచే విమర్శలు ఎదుర్కొవాల్సి వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వినోదభరితమై సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొడవ నటిని నేనే అని పేర్కొంది. దీంతో ఆమె వ్యాఖ్యలు కూర్గ్స్ సామాజిక వర్గంలో తీవ్ర చర్చకు దారితీసింది. ఆ కమ్యూనిటీకి చెందిన పలువురు కళాకారులు , నటీనటులు రష్మికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వాదనను తీవ్రంగా ఖండించారు. ఒక్కసారి గతం కూడా తెలుగుకోవాలని హితవు పలికారు. రష్మిక పేరు వినిపించకముందే చాలా మంది నటీనటులు వెండితెరపై అలరించారని గుర్తు చేశారు. రష్మిఖ వ్యాఖ్యలపై సీనియర్ నటి నెరవండ ప్రేమ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ ఇండస్ట్రీలో తమదైన ముద్ర వేసిన కళాకారుల గురించి కొడవ సమాజానికి నిజం తెలుసని పేర్కొన్నారు. 90 దశకం నుంచే అనేక మంది కళాకారులు కొడవ సామాజిక వర్గం నుంచి వచ్చారని గుర్తు చేశారు. రష్మిక పేరు వినపించముందే తాము చిత్ర పరిశ్రమలో ఉన్నామని చెప్పుకొచ్చారు. శశికళ నాకంటే ముందు నుంచి సహాయ పాత్రలో నటించారని పేర్కొన్నారు. కన్నడ , తెలుగు, తమిళం , మళయాళం చిత్రాల్లో తన వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. ఎన్నో ఫిల్మ్ ఫేర్ అవార్డులను సహితం గెలుచుకున్నారు. మరో వైపు రష్మిక వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని మరి కొందరు కొట్టిపారేశారు. నటుడు నిధి సుబ్బయ్య ఆమె చెప్పినంత మాత్రాన అది నిజం కాదు.. ఆ మాటలను పట్టించుకోవద్దని చూసించారు. రష్మిక ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేసిందో తెలియదు.. ఆమెనే వివరణ ఇస్తే బాగుంటుందని పేర్కొన్నారు. మరి రష్మిక వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో, ఈ వివాదంపై ఆమె ఎలా స్పందిస్తుందో అనేది కొడవ సమాజంతో పాటు సినీ వర్గాలన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఆమె వివరణ ఈ వివాదానికి ముగింపు పలుకుతుందేమో వేచి చూడాలి..

# రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కిన మాదాపూర్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుధా



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.వివరాల ప్రకారం.. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్?గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు 2025, జూలై 8న హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్?లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్స్ చేసి టాక్స్ ఆఫీసర్? సుధాను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్?లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాఃపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు ఏసీబీ అధికారులు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# :సైలెంట్ హార్ట్ అటాక్..ఏ లక్షణాలు ఉండవు.. చాలా డేంజర్..డాక్టర్లు ఏం చెబుతున్నారంటే



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా గుండెపోటు వస్తే ఛాతినొప్పి, చెమటలు పట్టడం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది మనందరికి తెలుసు.. అయితే ఎటువంటి లక్షణాలు లేని హార్ట్ అటాక్ కూడా ఉందని బాంబ్ పేల్చారు డాక్టర్లు. హార్ట్ అటాక్ లు ఐదు రకాలుగా ఉంటాయని..వాటిలో ఒక రకం హార్ట్ అటాక్ ఎటువంటి సింప్టమ్స్ లేకుండానే వస్తుందని..ఇది చాలా డేంజర్ అని హెచ్చరిస్తున్నారు. మరి ఇటువంటి హార్ట్ అటాక్ ను ముందుకు ఎలా గుర్తించాలి..ఏవిధమైన టెస్టుల ద్వారా ఈ రకం గుండెపోటును గుర్తించవచ్చు. వంటి అంశాల గురించి ఓ ప్రముఖ డాక్టర్ ఇటీవల తన పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సంచలన విషయాలు బయటపెట్టారు.. ఫుల్ డిటెయిల్స్?లోకి వెళితే..

ప్రముఖ డాక్టర్ శ్రీరామ్ నూనె ది రణవీర్ షో పాడ్ కాస్ట్ లో ఓ భయంకరమైన నిజాన్ని బయటపెట్టారు. గుండెపోటులు ఐదు రకాలుంటాయని.. వాటిలో ఒకటి ఎటువంటి సంకేతాలు లేకుండానే అటాక్ అవుతుందని చెప్పారు. దీనిని సైలెంట్ హార్ట్ అటాక్ అని పిలుస్తారని చెబుతున్నారు. సైలెంట్ హార్ట్ అటాక్ అంటే గుండెపోటు వచ్చినప్పటికీ, సాధారణ గుండెపోటులో కనిపించే తీవ్రమైన ఛాతీ నొప్పి వంటి స్పష్టమైన లక్షణాలు ఏవీ కనిపించవు. దీనిని "సైలెంట్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్" అని కూడా పిలుస్తారు. దీని లక్షణాలు చాలా తేలికపాటిగా లేదా వేరే సమస్యగా పొరబడే విధంగా ఉంటాయని అంటున్నారు. లేదా అస్సలు కనిపించకపోవచ్చు. అందువల్ల దీనికి గుర్తించడం కష్టం అంటున్నారు.

**సైలెంట్ హార్ట్ అటాక్ ఎందుకు వస్తుంది?**

సైలెంట్ హార్ట్ అటాక్ సాధారణ గుండెపోటుకు కారణమయ్యే అవే కారణాల వల్ల వస్తుంది. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు (కరోనరీ ధమనులు) అడ్డుపడటం వల్ల గుండె కండరాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఇది జరుగుతుంది. ఈ అడ్డంకి సాధారణంగా ధమనులలో కొవ్వు ,కొలెస్ట్రాల్ నిక్షేపాలు (ప్లాక్) పేరుకుపోవడం వల్ల ఏర్పడుతుంది. ఈ ప్లాక్ విరిగిపోయి రక్తం గడ్డకట్టడానికి దారితీసినప్పుడు, అది రక్త ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకుంటుంది. ఫలితంగా గుండెపోటు వస్తుందంటున్నారు డాక్టర్లు. కొన్ని కొన్నిసార్లు గుండెకు రక్తాన్ని తీసుకువెళ్ళే కరోనరీ ఆర్టరీ స్పామ్ అంటే అకస్మాత్తుగా సంకోచించడం కూడా రక్త ప్రవాహాన్ని అడ్డుకుని గుండెపోటుకు కారణం కావచ్చుంటున్నారు.

**సైలెంట్ హార్ట్ అటాక్ లక్షణాలు..**

సైలెంట్ హార్ట్ అటాక్ లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి.ఇతర సాధారణ సమస్యలుగా భావించేలా ఉంటాయంటున్నారు డాక్టర్లు. ఛాతీలో తేలికపాటి అసౌకర్యం లేదా నొప్పిలా అనిపిస్తుంది. ఇది సాధారణ గుండెపోటులో లాగా తీవ్రమైన నొప్పి కాకుండా ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా మంటగా అనిపించవచ్చు. ఇది వచ్చి వెళ్లిపోవచ్చు. ఇటువంటి లక్షణాలు అజీర్తి, గ్యాస్ లేదా కండరాల నొప్పితో ఉన్నప్పుడు కూడా కనిపిస్తాయి. అందుకే గుండెపోటు కాదు అని భ్రమించేలా ఈ లక్షణాలుంటాయంటున్నారు డాక్టర్ నూనె.

చిన్నపాటి పని చేసినా లేదా ఎలాంటి కారణం లేకుండానే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు.

విపలరీతమైన అలసట లేదా బలహీనత..ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీనిని ఒత్తిడి లేదా నిద్రలేమి లక్షణాలుగా కూడా మనం పొరపాటుగా భావించే అవకాశం ఉంటుందన్నారు. గుండెల్లో మంట, అజీర్ణం, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు సైలెంట్ హార్ట్ అటాక్ సింప్టమ్స్ గా ఉంటాయంటున్నారు. ఇవి కడుపుకు సంబంధించిన సమస్యలుగా కూడా భావిస్తారు.

శరీరంలోని ఇతర ప్రాంతాల్లో నొప్పి.. నొప్పి ఛాతీకి మాత్రమే పరిమితం కాకుండా దవడ, మెడ, వీపులో ముఖ్యంగా భుజాల మధ్య ఎడమ చేయి లేదా కడుపు వరకు నొప్పిగా అనిపించొచ్చంటున్నారు. తలతిరగడం లేదా మైకం..రక్త ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల మైకం లేదా కళ్లు తిరిగినట్లు అనిపించవచ్చంటున్నారు డాక్టర్ నూనె.

చల్లని చెమటలు: శారీరక శ్రమ లేకుండానే లేదా ఆందోళన లేకుండానే చల్లని చెమటలు పట్టడం.

**సైలెంట్ హార్ట్ అటాక్ నిర్ధారణ ,చికిత్స**

సైలెంట్ హార్ట్ అటాక్ తరచుగా రెగ్యులర్ హెల్త్ చెకప్‌లలో ముఖ్యంగా ECG (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) లేదా ఎకోకార్డియోగ్రామ్ వంటి పరీక్షలలో అనుకోకుండా బయటపడుతుంది. ఎందుకంటే హార్ట్ అటాక్ గుండె కండరాలకు నష్టం కలిగిస్తుంది. అది ఈ పరీక్షలలో స్పష్టంగా కనిపిస్తుంది. సైలెంట్ హార్ట్ అటాక్ నిర్ధారణ అయిన తర్వాత చికిత్స సాధారణ గుండెపోటుకు అందించే చికిత్స లాగానే ఉంటుందంటున్నారు డాక్టర్లు. ఇందులో మందులు, జీవనశైలి మార్పులు, అవసరమైతే యాంజియోప్లాస్టీ లేదా బైపాస్ సర్జరీ వంటి విధానాలతో చికిత్స చేస్తామని చెబుతున్నారు డాక్టర్లు.

తీసుకోవలసిన జాగ్రత్తలు..

సైలెంట్ హార్ట్ అటాక్‌ను నివారించడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పలు జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం అంటున్నారు డాక్టర్లు.

ఆరోగ్యకరమైన ఆహారం: కొవ్వు పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం: ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు.

**బరువు అదుపు: ఆరోగ్యకరమైన బరువును మెయింటెన్ చేయాలంటున్నారు డాక్టర్లు.**

రక్తపోటు ,మధుమేహ కంట్రోల్.. మీకు హైబీపీ లేదా డయాబెటిస్ ఉంటే క్రమం తప్పకుండా మందులు వాడాలి ,వైద్యుల సలహాలు పాటించాలంటున్నారు.

మందు అలవాటు, పొగతాగడం వంటి అలవాట్లుఉంటే వెంటనే మానేయాలంటున్నారు

ఒత్తిడిని తగ్గించుకోవాలంటున్నారు డాక్టర్లు. ఒత్తిడిని నియంత్రించడానికి

యోగా, ధ్యానం వంటివి చేయవచ్చు.

క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు: ముఖ్యంగా 30 ఏళ్లు పైబడిన వారు, గుండె సమస్యల ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, %జుజ+% వంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలంటున్నారు.

పైన పేర్కొన్న లక్షణాలలో ఏవి కనిపించినా లేదా గుండె ఆరోగ్యం గురించి ఆందోళనగా ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్రమైన పరిణామాలు సంభవించవచ్చంటున్నారు డాక్టర్లు.

# ఈ 17 రకాల ట్యాబ్లెట్లు బయట పడేస్తున్నారా..? వద్దు వెరీ డేంజర్.. ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మంది ఇండ్లలో ఉపయోగించని రకరకాల ట్యాబ్లట్లు ఉంటాయి. ఎప్పుడో తెచ్చి వాటిని ఉపయోగించకపోవడం వల్ల అవి ఎక్స్?పైరీ అయిపోతాయి. ఆ తర్వాత వాటిని బయటపడేస్తుంటాం. కానీ ఇలా గడువు ముగిసిన మందులను బయట పడేయటం ప్రమాదమని హెచ్చరిస్తోంది సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ . ఎక్స్?పైరీ అయిన మందులను బయట పడేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని చెప్తోంది. ఎందుకంటే బయటపడేసే ఎక్స్?పైరీ మందులు ప్రజలు, జంతువులు, పక్షులు, పర్యావరణానికి హాని కలిగిస్తాయంట. ఇందులో ముఖ్యంగా 17 రకాల ట్యాబ్లట్లు అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది %జణూజూ%. గడువు ముగిసిన తర్వాత ఈ 17 రకాల ఔషదాలను బయటపడేస్తే చాలా ప్రమాదమంట. ఎక్స్?పైరీ అయిన మందులను బయటపడేయడం కాకుండా టాయిలెట్‌లో ఫ్లష్ చేయడం మంచిదని సూచించిందిసెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్.

ఫెంటానిల్
ఫెంటానిల్ సిట్రేట్
దయాజెపామ్
బుప్రెనార్ఫిన్
బుప్రెనార్ఫిన్ హైడ్రోక్లోరైడ్
మార్ఫిన్ సల్ఫేట్
మెథడోన్ హైడ్రోక్లోరైడ్
హైడ్రోమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్
హైడ్రోకోడోన్ బిటార్ట్రేట్
టాపెంటాడోల్
ఆక్సికోడోన్ హైడ్రోక్లోరైడ్
ఆక్సికోడోన్
ఆక్సిమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్
సోడియం ఆక్సిబేట్
ట్రామాడోల్
మిథైల్ఫెనిడేట్
మెపెరిడిన్ హైడ్రోక్లోరైడ్

పై జాబితాలోని మందులను గడువు ముగిసిన తర్వాత లేదా అవి అవసరం లేనప్పుడు బయటపడేయడం కంటే ఫ్లష్ చేయడం సురక్షితం. ఎందుకంటే ఈ ట్యాబ్లట్లు దుర్వినియోగం జరిగితే చాలా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అంతేకాకుండా ఈ మందులను అనారోగ్యానికి గురైన వ్యక్తి కాకుండా వేరే ఎవరైనా తీసుకుంటే చాలా ప్రమాదమని, కొన్నిసార్లు ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది .

ఇంట్లోని ఎక్స్ పైరీ మందులు ఉండటం వల్ల పెంపుడు జంతువులకు కూడా ప్రమాదమేనని.. అందుకే గడువు తీరిన ట్యాబ్లట్లను వెంటనే ఫ్లష్ చేయాలని సూచించింది సీడీఎస్?సీవో. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి "డ్రగ్ టేక్ బ్యాక్" కార్యక్రమాల ద్వారా ఇతర ఔషధాలను శాస్త్రీయంగా పారవేయడంపై %జణూజూ% అవగాహన కల్పిస్తోంది. ఎక్స్?పైరీ మందులు బయటపడేయడం వల్ల భూగర్భ జలాల్లోకి చేరి అనేక వ్యాధులు సంక్రమించడానికి కారణమవుతోందట. అందుకే గడువు తీరిన మందులను బయట పడేయకుండా ఇంట్లోనే టాయిలెట్లో ఫ్లష్ చేయాలని సూచించింది సీడీఎస్?సీవో

# దేశంలోని స్కూల్స్ పిల్లలను పేదలుగా మారుస్తున్నాయా..: సోషల్ మీడియాలో చర్చ ఎందుకు..?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత విద్యా వ్యవస్థ బ్రిటీష్ కాలం నాటిది. ఇప్పటికీ ప్రపంచం వేగంగా ముందుకెళుతున్నా విద్యా సంస్కరణ విషయంలో మాత్రం భారత్ స్వాతంత్ర్యానికి ముందే నిలిచిపోయింది. ఇదంతా ఒట్టి మాటలు కాదు, మార్పు కావాలంటూ చాలా మంది మ్నెత్తుకుని చెబుతున్న నిజాలు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, స్టేట్.. సిలబస్ ఏదైనా పిల్లల్ని పేదలుగా మార్చేస్తున్నాయనేది నెట్టింట అసలు వాదన. తాజాగా భారత విద్యా వ్యవస్థపై అనలిస్ట్ కామెంట్స్ అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో స్కూల్స్ పిల్లలకు సంపదకు అవసరమైన సరైన స్కిల్స్ అందించటంలో పూర్తిగా విఫలం అవుతున్నాయని హైదరాబాదుకు చెందిన ఆర్థిక విశ్లేషకతుడు హార్థిక జోషి విమర్శించారు. స్కూల్స్ పిల్లలను భావి భారత వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దకుండా ఉద్యోగులను ఉత్పత్తికి కేంద్రాలుగా మారాయన్నారు. సాంప్రదాయంగా వస్తున్న ఆర్థిక విద్య ప్రజలను హాయిగా పేదలుగా ఉండేలా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు జోషి.

ప్రస్తుతం ఉన్న స్కూల్స్ పిల్లలకు ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సురక్షితంగా ఎలా ఉండాలి.. రూల్స్ ఫాలో అవుతూ ఎలా బతకాలనే విషయాలను మాత్రమే నేర్పిస్తోందన్నారు. సంపదను ఎలా సృష్టించాలి, నలుగురికి ఎలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించాలనే స్కిల్స్ నేర్పించటం లేదన్నారు. వడ్డీ లెక్కల కోసం పొదుపు, బడ్జెటింగ్ అంశాలు నేర్పించే స్కూల్స్.. అసలైన ఇన్వెస్ట్మెంట్, ఎంటర్ ప్రెన్యూర్షిప్, నెగోషియేషన్ స్కిల్స్ అందించటంలో విఫలం అవుతున్నాయని అన్నారు జోషి. అసలైన వెల్త్ బిల్డింగ్ రిస్క్ ను అర్థం చేసుకోవటంలోనే ఉంటుందని జోషి చెబుతున్నారు. రిస్క్ తప్పించుకోవటానికి కంఫర్ట్ జోన్లలో జీవించటానికి చేసే పనులు జీవితంలో ఎదగటానికి అవరోధాలుగా మారతాయన్నారు. ప్రజలు తమకోసం డబ్బు పనిచేసేలా చేయాలి కానీ.. ప్రతినెల ఈఎంఐలు, బిల్లులు కట్టడానికి మాత్రమే డబ్బు సంపాదించేలా బ్రతక్కూడదని జోషి సూచించారు. అసలు యజమానిలా ఆలోచించేలా స్కూలింగ్ లేదని.. ఏది చదివితే ఏ ఉద్యోగం వస్తుంది, దానికి ఎంత జీతం ఇస్తారు అనే బానిస ధోరణిని మాత్రమే స్కూల్స్ నేర్పిస్తున్నాయని జోషి చెప్పారు. అసలు వస్తున్న ఆదాయాన్ని ఎలా ఉపయోగించాలి. దాని దేనికి ఎంత అలకేట్ చేయాలి, ఎంత దాయాలి.. దాస్తే ఎక్కడ ఎలా దాయాలి అనే విషయాలను ఫైనాన్షియల్ లిటరసీ కింద నేర్చుకోవాలన్నారు. దీనిని విస్మరించి స్వేచ్ఛగా వచ్చిన జీతంతో జీవితం గడిపే విధంగా తీర్చిదిద్దటం మానేయాలని జోషి అభిప్రాయపడ్డారు. కేకు కొనుక్కోవటం కాదు బేకరీకి ఓనర్ ఎలా అవ్వాలనే ఆలోచన వచ్చే స్థాయికి విద్య మారాలన్నారు.

# ఈ సారి ఫైనల్‌కు ఆ ఇద్దరూ రావాలి.. కానీ అతడే గెలవాలి: విరాట్ కోహ్లీ





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, టెన్నిస్ లెజెండ్ నోవాక్ జోకొవిచ్ మధ్య మంచి ఫ్రెండ్ షిప్ ఉంది. వీరిద్దరూ కలవకపోయినా 2024 జనవరిలో వీడియో ద్వారా వీరు గతంలో మాట్లాడుకున్నారు. కోహ్లీ వన్డేల్లో 50వ సెంచరీ చేసినప్పుడు కూడా జొకోవిచ్ తన ఇన్‌స్టా స్టోరీలో జొకోవిచ్ అభినందనలు తెలిపాడు. అంతేకాదు కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్క్రెడిబుల్ ఇన్నింగ్స్" అని జొకోవిచ్ ప్రశంసించాడు. ఇక వీరిద్దరి మధ్య ఉన్న స్పెషల్ బాండ్ కొనసాగుతోంది.

ప్రస్తుతం ఇంగ్లాండ్ లో ప్రతిష్టాత్మక వింబుల్డన్ టోర్నీ జరుగుతుంది. సోమవారం (జూలై 7) 24 గ్రాండ్ స్లామ్స్ వీరుడు నోవాక్ జొకోవిచ్ వింబుల్డన్ మ్యాచ్ చూడడానికి విరాట్ కోహ్లీ, అతని భార్య అనుష్క శర్మతో కలిసి హాజరయ్యారు. సెంటర్ కోర్ట్ రౌండ్ ఆఫ్ 16లో జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో డి మినౌర్‌పై 1-6, 6-4, 6-4, 6-4 తేడాతో జొకోవిచ్ విజయం సాధించాడు. ఈ మ్యాచ్ లో వెనకపడినప్పటికీ జొకోవిచ్ పుంజుకున్న తీరు కోహ్లీకి బాగా నచ్చింది. దీంతో మ్యాచ్ తర్వాత జొకోవిచ్ ను కోహ్లీ ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. అద్భుతమైన మ్యాచ్.. ఇలాంటి మ్యాచ్ లు జొకోవిచ్ కే సాధ్యమంటూ కోహ్లీ తన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేసాడు.మ్యాచ్ తర్వాత కోహ్లీ జొకోవిచ్ తో ఉన్న ఫ్రెండ్ షిప్ పై స్పందించాడు. " నేను కొంతకాలంగా నోవాక్‌తో టచ్‌లో ఉన్నాను.

మేము ఒకరికొకరం మెసేజ్ లు చేసుకుంటాం. ఈ వింబుల్డన్ ఫైనల్స్ లో నోవాక్, కార్లోస్ ఫైనల్స్‌లో ఉండాలని నేను కోరుకుంటున్నాను. బహుశా నోవాక్ ఈ టైటిల్ గెలవాలని కోరుకుంటున్నాను. టైటిల్ సాధిస్తే జొకోవిచ్ కెరీర్ లో ఇది అత్యంత గొప్ప విషయం అవుతుంది. అతను అన్ని జనరేషన్స్ లో గొప్పవాడు. ప్రస్తుతం నంబర్ వన్ కాకపోయినా, అత్యధిక గ్రాండ్ స్లామ్స్ సాధించిన వ్యక్తి. అతను ఫైనల్స్‌లో కార్లోస్‌తో ఆడాలని మరియు అతను గెలవాలని నేను నిజంగా కోరుకుంటున్నాను". అని కోహ్లీ చెప్పుకొచ్చాడు.

ఆగస్టు నెలలో బంగ్లాదేశ్ తో జరగనున్న వన్డే సిరీస్ వాయిదా పడడంతో కోహ్లీ టీమిండియా తరపున అక్టోబర్ 19 న ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా టీమిండియా 3 వన్డేలు ఆడనుంది. మరోవైపు డి మినౌర్‌పై నాలుగో రౌండ్ లో గెలిచిన జొకోవిచ్.. వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాడు. క్వార్టర్ ఫైనల్ లో తబిలోతో జొకోవిచ్ తలపడాల్సి ఉంది.

# ఇంగ్లాండ్ బిగ్ స్కెచ్.. టీమిండియాను బోల్తా కొట్టించడానికి గ్రీన్ పిచ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ పర్యటనలో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య గురువారం (జూలై 10) నుంచి మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. లండన్ వేదికగా ప్రతిష్టాత్మక ఐకానిక్ లార్డ్స్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గెలిచి ఇంగ్లండ్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిన టీమిండియా అదే ఊపును మూడో టెస్టులోనూ కొనసాగించాలని కోరుకుంటుంది. రెండో టెస్టుకు దూరమైన బుమ్రా తిరిగి రావడంతో ఈ మ్యాచ్ లో టీమిండియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మరోవైపు ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గ్రీన్ పిచ్ తయారు చేసి ఏకంగా నలుగురు స్పెషలిస్ట్ సీమర్లతో బరిలోకి దిగనున్నట్టు సమాచారం. రెండో టెస్టులో ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో ఉన్న ఇంగ్లాండ్ మూడో టెస్ట్ కోసం గట్టి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. లార్డ్స్ టెస్ట్ కోసం ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే గ్రీన్ పిచ్ తయారు చేస్తున్నట్టు సమాచారం. తొలి రెండు టెస్టుల్లో ఫ్లాట్ వికెట్లు తయారు చేసిన ఇంగ్లాండ్ భారత బ్యాటర్లను ఆపడంలో విఫలమయ్యారు. దీంతో మూడో టెస్టుకు మాత్రం బౌలింగ్ పైనే దృష్టి పెట్టింది. క్యూరేటర్లు గ్రీన్ పిచ్ తయారు చేసి ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా పిచ్ ను మారుస్తున్నారు. ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ రిక్వెస్ట్ చేయడంతో క్యూరేటర్లు పేస్ బౌలింగ్‌కు సరిపోయే వికెట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

పిచ్‌పై ఎక్కువగా గ్రాస్‌ను ఉంచినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్లు అందుబాటులో ఉండడంతో ఈ మ్యాచ్ లో భారత బ్యాటింగ్ కు పెద్ద పరీక్ష ఎదురు కానుంది. ఒకవేళ గ్రీన్ పిచ్ అయితే టీమిండియా సైతం నలుగురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. సుందర్ స్థానంలో బుమ్రా జట్టులోకి రానున్నాడు. సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ కృష్ణ, బుమ్రా లు భారత ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకుంటారు. రెండో టెస్టులో బాగా ఆడినప్పటికీ.. పిచ్ ను దృష్టిలో పెట్టుకొని సుందర్ పై వేటు పడక తప్పదు.

# ఆస్ట్రేలియా టూర్‌కు ఇండియా.. నాలుగు నెలలకు ముందే టికెట్స్ ఖతం







**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ తో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ టీమిండియా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సిరీస్ ఆడేందుకు బంగ్లా బోర్డు సిద్ధంగా ఉన్నప్పటికీ టీమిండియాను పంపేందుకు భారత కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈ సిరీస్ సెప్టెంబర్ 2026 కు వాయిదా పడింది. బంగ్లాతో సిరీస్ పోస్ట్ పోన్ కావడంతో భారత్ తర్వాత ఆడబోయే సిరీస్ గురించి చర్చ మొదలైంది. ముఖ్యంగా వన్డే, టీ 20 సిరీస్ పై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే టీమిండియా వైట్ బాల్ సిరీస్ కోసం మరో నాలుగు నెలలు ఎదురు చూడాల్సిన పరిస్థితి.

టీమిండియా తమ తదుపరి వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో ఈ మెగా సిరీస్ ప్రారంభమవుతుంది. భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించడానికి ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నప్పటికీ ఈ సిరీస్ క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉండడం విశేషం. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూా%) ఇప్పటికే ఎనిమిది మ్యాచ్‌లకు 90,000 కంటే ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయ్యాయి. సిడ్నీలో జరగబోయే మూడో వన్డేతో పాటు కాన్‌బెర్రాలో జరిగే తొలి టీ20కి టికెట్స్ పూర్తిగా అమ్ముడయ్యాయనని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది. మెల్ బోర్న్, గబ్బాల్లో జరగబోయే టీ20 మ్యాచ్ కు సైతం ఎక్కువగా టికెట్స్ అమ్ముడు పోయాయయని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. %జూా% ప్రకారం, ఇప్పటివరకు అమ్ముడైన టిక్కెట్లలో 16 శాతానికి పైగా భారతీయ అభిమానుల సంఘాలు కొనుగోలు చేశాయి. 2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది.అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. కోహ్లీ, రోహిత్ లను ఇకపై ఆస్ట్రేలియాలో చూడబోతున్నాం. 2027లో సౌతాఫ్రికా వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ కు వీరిద్దరూ ఆడి తమ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుంది.

# సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా దూసుకెళ్తున్న అనిల్!

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి లైనప్ చాలా సాలిడ్ గా ఉంది. ఓ వైపు యంగ్ డైరెక్టర్ వశిష్టతో సోషియా ఫాంటసీ డ్రామాగా విశ్వంభరను చేస్తున్న చిరూ, మరోవైపు టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది వెంకీతో కలిసి సంక్రాంతి కి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న అనిల్, ఇప్పుడు మెగాస్టార్ తో సినిమా చేస్తున్నారు.

అసలే అనిల్ రావిపూడికి మంచి కామెడీ సినిమాలు తీసి



ఆడియన్స్ ను అలరిస్తారని పేరుంది. ఇప్పుడు అతనికి చిరంజీవి లాంటి కామెడీ టైమింగ్ ఉన్న హీరో దొరికితే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంచి చెప్పనక్కర్లేదు. చిరూ కెరీర్ లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే అనిల్ రావిపూడి రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేశారు. ఇప్పుడు మెగా157కు సంబంధించిన మూడో షెడ్యూల్ కు మేకర్స్ ప్లాన్ చేశారు. అందులో భాగంగానే జులై 8న మెగా157 మూడో షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభం కానుంది. హైదరాబాద్ లో కొన్ని రోజుల షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ కేరళకు వెళ్లనుందని తెలుస్తోంది. జులై 22కు మెగా157 మూడో షెడ్యూల్ ను పూర్తి చేయనున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఫిల్మ్ మేకింగ్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అని పేరున్న అనిల్ రావిపూడి మెగా157ను మరింత స్పీడుగా తెరకెక్కిస్తున్నారు. అలా అని క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని తెలుస్తోంది. తన గత సినిమాల కంటే మెరుగ్గా ఈ సినిమాను క్వాలిటీతో తెరకెక్కిస్తున్నారు అనిల్ రావిపూడి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మెగా157ను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.



నర్గీస్ ఫక్రీ నలుపు రంగులో కలర్ ఫుల్ కలకలం రేపుతోంది



మీనాక్షి చౌదరి సిల్వర్ డ్రెస్‌లో అదరగొట్టింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com